సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉత్తరాంధ్ర
గురువారం 10-4-2025
పేజీలు: 8

# అదంతా జగన్ డ్రామానే..!



- 11 సీట్లు ఇచ్చినా బుద్ధి రాలేదా..
- పోలీసుల మనోభావాలు దెబ్బ తీసేలా మాట్లాడతారా
- మాజీ సీఎం హెలికాప్టర్ వివాదంపై హోంమంత్రి అనిత ఫైర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 9, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హెూంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విశాఖలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు 11 సీట్లతో తీర్పిచ్చినా సిగ్గు రాలేదా అంటూ ఫైర్ అయ్యారు. గతంలో ఐపీసీ కన్నా వైసీపీ కోడ్ అమల్కెందన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి అక్కడి పరిస్థితుల దృష్ట్యా 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు. మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. (తరువాయి 2వ పేజీలో)

## రెవెన్యూ సమస్యల పరిష్కారంలో
# వ్యూహాత్మకంగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**విశాఖపట్నం, ఏప్రిల్ 9, మేజర్‌న్యూస్ :** తాత్కాలిక, దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది వ్యూహాత్మకంగా వ్యవహరించాలని, పారదర్శకత లోపించకుండా ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి రెవెన్యూ వర్క్ షాప్ లో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. రెవెన్యూ పరమైన అన్ని అంశాలపై, నిబంధనలపై, ప్రభుత్వం జారీ చేసే జీవోలపై పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు అందరూ అవగాహన కలిగి ఉండాలని, సవరణలు, మార్పులపై అప్ డేట్ అవుతూ ఉండాలని సూచించారు. ప్రజల అవసరాలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సరళతర విధానంలో ప్రక్రియలను నిర్వహించాలని హితవు పలికారు. వర్క్ షాప్ లో భాగంగా ఆక్రమణల క్రమబద్ధీకరణ, భూముల బదలాయింపు, సర్వే, మ్యుటేషన్, రిజిస్ట్రేషన్, గిఫ్ట్ డీడ్, కన్వేయన్స్ డీడ్, 22ఏ జాబితా, ప్రభుత్వ భూముల ఆక్రమణ - చర్యలు, 27, 30, 296, 388 వంటి జీవోల అమల్లో అనుసరించాల్సిన విధానాలపై రెవెన్యూ సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ క్రమబద్ధీకరణ పథకం, 2025 ద్వారా వీలైనంత మందికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. 15.10.2019 కంటే ముందు ఆక్రమించుకున్న వారికి ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు గురించి తెలపాలని, పూర్తి సహకారం అందించాలని సూచించారు. నగరంలోని ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ గురించి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.30(296, 388) ఆధారంగా ప్రక్రియలను త్వరితగతిన (తరువాయి 2వ పేజీలో)

# హోంమంత్రి వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

### వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



**శ్రీకాకుళం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** లింగమయ్య హత్యను కుటుంబ తగాదా అంటూ చెప్పడం హోంమంత్రికి ఏమాత్రం తగదు. అది బాధిత కుటుంబాన్ని అవమానపరచడమే కాదు, పోలీసు దర్యాప్తుపై ప్రభావం చూపే ప్రయత్నం కూడా" అంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా స్పందించారు. హోంమంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం జిల్లాలో మంగళవారం పర్యటించి, మీడియాతో మాట్లాడిన వ్యాఖ్యలపై ధర్మాన మండిపడ్డాడు. "లింగమయ్య హత్య ఒక రాజకీయ కుట్రలో భాగం. ప్రజల ముందు జరిగిన హత్యను కుటుంబ వివాదంగా చిత్రీకరించడం బాధాకరం. జగన్ బాధితులను పరామర్శించడాన్ని విమర్శించడం మానవత్వానికి విరుద్ధం" అని కృష్ణ దాస్ వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నవాళ్లు దిశా దృష్టి కోల్పోయారు. "ఒక రాష్ట్ర హెూంమంత్రి పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా మాట్లాడాలి. కానీ అనిత వ్యాఖ్యలు చూస్తే, ఆమె హెూంమంత్రిగా కాదు, టీడీపీ నాయకురాలిగా మాట్లాడినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. దాంతో ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయి," అని విమర్శించారు.

#### వాస్తవాలు దాచే ప్రయత్నం

"ఇది స్పష్టంగా రాజకీయ హత్య. ఇప్పుడదాన్ని దారి తప్పించే ప్రయత్నం జరుగుతోంది. అసలు విషయాలు బయటకు రాకుండా చేయాలన్నది అధికార పక్ష లక్ష్యంగా కనిపిస్తోంది. దర్యాప్తు పూర్తయ్యేలోపు అధికార ప్రతినిధులు ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదు. అదే మాన్యువల్ ప్రకారం కూడా," అని ధర్మాన కృష్ణ దాస్ సూచించారు.

#### జగన్‌కి ప్రజల మద్దతు ఉన్నందుకే భయపడుతున్నారు

"వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించాలనే ప్రయత్నం జరుగుతోంది. జగన్ నాయకత్వాన్ని తక్కువచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ ప్రజలు నిజాయితీని గుర్తిస్తారు. మిగతా వారు మాటలతో మాయచేస్తే, జగన్ పనితో నమ్మకం కలిగించారు" అని ధర్మాన వ్యాఖ్యానించారు.

# జోన్2లో పడకేసిన పారిశుధ్యం

**మధురవాడ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జోన్ 2 కి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఐటీ పార్కులు అత్యధికంగా కట్టడాలు ఈ జోన్ టు పరిధిలోనే ఉన్నాయి. అయితే జోన్ టు పరిస్థితి పైన పటారం లోన లొటారంలో ఉంది నిన్న రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్లపైకి కాలవ మురుగు నీరు వచ్చి తెల్లవారి ప్రజలు నడవడానికి కూడా వీలులేని పరిస్థితిగా తయారైంది. తూతూ మంత్రంగా కాలువల శుభ్రం చేయడం తప్పితే కాలవల్లో ఉన్న ప్లాస్టిక్ వేస్టేజ్ ని ఏనాడు బయటికి తీసిన పాపాన లేదు. చిన్నపాటి వర్షానికి ఇలా అయితే భారీ వర్షాలు వస్తే అంతేసంగతులు. మధురవాడ బ్రిడ్జ్ దగ్గర పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. ముఖ్యంగా ఆరవార్డు పరిస్థితి మరీ ఘోరంగా ఉంది వైసీపీలో గెలిచిన కార్పొరేటర్ అందుబాటులో ఉండరు ఉన్న కూటమి నాయకులు వారి పక్కన ఉన్న వీధులను





పట్టించుకున్నారే తప్ప సాయి ప్రియా లే అవుట్ ఉజ్వల హాస్పిటల్ పరిసర ప్రాంతాలను పట్టించుకున్న నాథుడే లేడు. అలాగే డి మార్ట్ వద్ద ట్రాఫిక్ జామ్ అయినప్పుడు డీమార్ట్ ముందు రోడ్ నుండి ట్రాఫిక్ అంతా పక్కన ఉన్న మట్టి రోడ్ మీదుగా రెవాళ్ళపాలెం వైపు ద్విచక్ర వాహనాలు నుండి పెద్ద కార్లు సైతం ఈ మట్టి రోడ్ లో వెళ్తాయి చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీరు చేరడం వల్ల స్కూల్ పిల్లలు ఉద్యోగస్తులు మరియు మహిళలు నడిచి వెళ్లే సమయంలో ఈ వాహనాలు వెదజల్లే బురదను భరించవలసిందే .బురదలోనే నడవల్సిందే ఇప్పటికైనా జోన్ టు కమిషనర్ దీనిపై దృష్టి సారించి శానిటేషన్ సిబ్బంది సంబంధిత అధికారులు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం అదేవిధంగా దోమల మందు కొట్టించడం వంటివి చేయకపోతే భవిష్యత్తులో మరింత ఇబ్బందులు రోడ్లు బురదమయం అవుతాయని పలువురు స్థానికులు వాపోయారు.

# తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



4వ పేజీలో

## ట్రైబల్ వెల్ఫేర్ పనులను పరిశీలించిన విజిలెన్స్ ఎస్పీ



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 09:(మేజర్ న్యూస్):** విజిలెన్స్ డిజి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా మరియు అమలు విభాగం ఎస్పీ బర్ల ప్రసాదరావు మరియు ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చేపట్టిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు యొక్క పనులను పరిశీలనలో భాగంగా కురుపాం మండల పరిధిలో నిర్మాణములో వున్న పాఠశాలను బుధవారం పరిశీలించారు. ఈమేరకు ఎస్పీ, ఆమోదము పొందిన ప్లాన్ల ప్రకారం నిర్మాణములు జరుగుతున్నది లేనిది తనిఖీ చేస్తున్నామని, నాణ్యత పరీక్షలు చేసిన పిదప పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, తాగు నీరు సమస్య, రాత్రి సమయాలలో లైటింగ్ లేకపోవడం, కాంపౌండ్ వాల్, కిటికీలకు గ్రిల్ లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థులు చెప్పగా, తగు చర్యలు తీసుకోవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. తనిఖీల లో విజిలెన్స్ డిఇ సత్యన్నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఇఇ మణిరాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రాని ఆర్థికంగా దివాళా తీయించిన వైసీపీ



**చీపురుపల్లి ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆర్థికంగా దివాళా తీయించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు ఆదేశాలు మేరకు వ్యక్తిగత, సామాజిక అంశాలపై అర్జీలను రామ మల్లిక్ నాయుడు కార్యకర్తల నుంచి బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యలను సావధానంగా విన్న ఆయన నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిని విజ్ఞప్తి చేసారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే కూటమికి ప్రజలు అవకాశం కల్పించారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు రౌతు కాము నాయుడు, పైల బలరాం, గవిడి నాగరాజు, దాసరి శివ ప్రసాద్, సారేపాక సురేష్, నాలుగు మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరు తిల్లుతో ఊబకాయం అనారోగ్యం




**బాడంగి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** పిల్లలకు చిరుతిళ్లు అలవాటు చేయడం ద్వారా ఊబకాయం వస్తుందని అది అనారోగ్యమని కావున మహిళలు తమ కడుపులో ఉన్న బిడ్డ నుంచి రెండు సంవత్సరాల వరకు ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిఓ కే రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండలం లోని ఆకుల కట్ట గ్రామంలో పోషణ పక్వాడ్ ప్రోగ్రామ్ ను అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. తల్లులకు 1000 డేస్ కేర్ గురించి అంటే తల్లి గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారము గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు ఏఎన్ఎం మహిళా పోలీస్ తల్లులు అంగన్వాడి టీచర్స్ సెక్టార్ సూపర్వైజర్ వై వి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## లూలూ విశాఖ నగరంలో వేరే చోటికి తరలించండి: ఆచార్య కెఎస్ చలం



**అక్కయ్యపాలెం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న లూలూ మాల్ ను నగరంలో వేరే ప్రాంతానికి మార్చాలని కోరుతూ ముఖ్యమంత్రికి,పర్యాటక శాఖ మంత్రికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ ఛైర్మన్ ప్రొఫెసర్ కె యస్.చలం లేఖ రాశారు. ఆర్ కె బీచ్ వద్ద గల ఏపీఐఐసీ స్థలంలో గతం లో వద్దనుకున్న భూమిలో మళ్ళీ రూ" 1500 కోట్ల తో లులూ కంపెనీ ద్వారా మాల్ కొనవెన్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని టూరిజం వారు చెప్పటం వీని ఆశ్చర్యానికి గురి అయ్యామన్నారు. . దీని ద్వారా ఉద్యోగాలు వస్తాయని, విశాఖ అభివృద్ధి జరుగుతుందని మంత్రి గారన్నట్లు వచ్చిన వార్త ఉత్తరాంధ్ర ప్రజలకు విశాఖ వాసులకు ఆశని పాతమగా వుంది. నిజానికి గతం లో ప్రజా ఉద్యమం ద్వారా యిది వద్దునుకున్నారు. గత ప్రభుత్వం మార్చింది. వద్దు అనుకోవటానికి కారణం– విశాఖ లోని పేద, మధ్య తరగతి ప్రజలకు ఉన్న ఒకే ఒక్క విశ్రాంతి, వినోద కాలక్షేప ప్రదేశం అది నగరం లో వున్న వన్నీ వ్యాపార మయమయం అయిపోయావి. ముఖ్యంగా బీచ్ లో యిప్పటికే ఆదివారం పూట అడుగు తీసి అడుగు వేయలేని పరిస్తితి వుంది. ట్రాఫిక్ గొడవలు గందరగోళం గా వుంటుంది. అటువంటి ప్రదేశం లో రోజు రెండు వేలమంది కార్లు, మంది మార్బలం తో అక్కడ వ్యాపార కార్య కాలపాలు నిర్వహిస్తే సామాన్యుడికి దిక్కెదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. యిప్పటికే అక్కడ వున్న స్థానిక నివాసాలు ఉండలేక వేరే చోటుకు పోదాం అనుకుంటున్నారు. అప్పుడు యిది రియల్ ఎస్టేట్ అభివృద్ధికి కూడా పనికి రాదు . యిది సిఆర్జెడ్ రేగులేషన్ లో 500 మీ లోపు వుంది. భవిష్యత్ లో గత 0 లో లాగే వ్యాజ్యాలకు, వివాదాలకు దారి తీయ వచ్చని తెలిపారు. విశాఖ వాసులు భావోద్రేకం గలవారు. ఈ ప్రాంతం వారికి వున్న ఒకే దిక్కు. అందుకే దానిపట్ల భక్తి మక్కువ ఎక్కువ. వారి భావాలకు దెబ్బ తగిలితే నిశ్శబ్దం గా తమ తీర్పు యిస్తారు. అందుచేత మీ యువ నాయకత్వానికి పెట్టుబడి పెట్టాలనుకునే ఉత్సాహ వంతులకు మీరు హితోపదేశం చేసి లులు ప్రాజెక్ట్ ను ఆర్ కె బీచ్ కాకుండా వేరే ప్రాంతానికి మళ్లించమని హితవు పలకండి. భవిష్యత్ లో మధురవాడ ఉత్తర దిక్కు వృద్ధి చెందెలా విఎంఆర్డిఏ వారి సహకారంతో వేరే చోట కు తరలించమని కోరుతున్నాము. గతం లో ఈ ప్రాజెక్టు కు ప్రత్యామ్నాయం గా గత ప్రభుత్వం చూపిన అంశాలు పరిగణ లోకి తీసుకుని విశాఖ వాసులకు మేలు చేయమని మనవి చేస్తున్నామని పేర్కొన్నారు.

## రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్





**అక్కయ్యపాలెం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** స్థానిక అక్కయ్యపాలెం రవీంద్ర భారతీ పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్ వేడుక నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మనోజ్ఞ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని,వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దే దిశగా కృషి చేయాలని,ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం ద్వారా వారిలోని ఆత్మవిశ్వాసం పెరిగి వారికి మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలఘుర్ మాట్లాడుతూ చిన్నారులలోని సృజనాత్మక శక్తి సామర్థ్యాలు వెలికి తీయడానికి తోడ్పడే విధంగా ఈ విద్యా విధానం అమలు చేయడం ద్వారా వారి భావి జీవితానికి మెరుగులు దిద్దడం జరుగుతుంది అని అన్నారు.కార్యక్రమములో నార్త్ ఆంధ్రా జోనల్ ఇంచార్జ్ వెంకటేష్,సీ జీ యం.వసంత,జీ యం.కె.రమ్య,చిన్నారులు,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.చిన్నారులు చేసిన పలు నృత్యాలు అందరినీ అలరించాయి.

(మొదటి పేజీ తరువాయి)

## అదంతా జగన్ డ్రామానే..!

పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించినందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడిరచారు. పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరి%యి%ట్నునదేనా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో 2526 హత్యలు జరిగాయని.. అక్కడికి వెళ్తామన్నా కూడా.. తాము ప్రొటెక్షన్ ఇస్తామని తెలిపారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హెూం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత గుర్తు చేశారు.

## వ్యూహాత్మకంగా వ్యవహరించాలి

చేపట్టాలని రెవెన్యూ సిబ్బందికి చెప్పారు. జిల్లాలోని ఇప్పటికే ఆక్రమణలకు గురైన భూములను గుర్తించి నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని సూచించారు. కన్వెయెన్స్ డీడ్ ఆధారంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, దీనికి రిజిస్ట్రేషన్ శాఖ సహకారం అందించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్.ఐ.సి. సహాయంతో డేటా బేస్ మేనేజ్మెంట్ నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించాలని, శ్లాట్ విధానం అమలు చేయాలని సూచించారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న వివిధ సమస్యలను తహశీల్దార్లు, డీటీలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇనాం భూములు, దేవాదాయ శాఖ పరిధిలోని భూముల విషయంలో వివరాలు సరిపోలటం లేదని, జీవో నెం.30, 296, 388 అమల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. 22ఏ జాబితాలను వెబ్ ల్యాండ్ లో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు తహశీల్దార్లు సూచించగా ప్రభుత్వానికి నివేదించి తదుపరి చర్యలు చేపడతామని కలెక్టర్ బదులిచ్చారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ బాలకృష్ణ, భీమిలి, విశాఖపట్టణం ఆర్డీవోలు సంగీత్ మాధుర్, పి. శ్రీలేఖ, సర్వే శాఖ ఏడీ సూర్యారావు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఎన్.ఐ.సి. అధికారి పాషా, ల్యాండ్ సెక్షన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

## పోర్ట్ హాస్పటల్ ప్రైవేటీకరణకు ఇచ్చిన రి-టెండర్ రద్దు చేయాలి

**విశాఖపట్నం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలని సొంత నిధుల తోటే హాస్పిటల్ అభివృద్ధి చేయాలని ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బంది పోస్టులు నైపుణ్యం గల డాక్టర్ తోటి భర్తీ చేయాలని మెరుగైన వైద్య పరికరాలు అందించాలని బుధవారం సిఐటి ఆధ్వర్యంలో ఏఓబి వద్ద మహా ధర్నా జరిగింది. ఈ మహా ధర్నాలో సిఐటియు గౌరవ అధ్యక్షులు విఎస్ పద్మనాభ రాజు గారి మాట్లాడుతూ పోర్టు యాజమాన్యం పిపిపి(పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్) పేరుతో 2024 సెప్టెంబరు 24న టెండర్‌కు పిలిచారు.కార్మికుల పోరాటం ఫలితంగా ఆ టెండర్ రద్దు అయ్యింది. మరల మార్చి 3న రీ టెండర్‌ను పిలిచారు. ఇది దుర్మార్గం. 40 వేలమంది ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబాల ఆరోగ్య భద్రతను ప్రమాదంలోకి నెడుతున్న ఘోర నిర్ణయం. ఈ నిర్ణయం రద్దుకై చేయాలి. కరోనా సమయంలో ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలను ఎలా దోపిడీ చేశాయో ప్రపంచం కళ్ళారా చూశాం. ప్రైవేట్ చేతికి పోయిన తర్వాత వైద్యం ఖరీదవుతుంది, ఇప్పటికే ముంబాయి పోర్టులో ప్రైవేటు కాంట్రాక్టర్ చేసుకున్న ఒప్పందంలోని క్లాజులు అమలు చేయలేమని హైకోర్టుకు వెళ్ళారు. పోర్టు హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పి, పోర్టు హాస్పిటల్ స్థలం సుమారు 7 ఎకరాలను కాజేసేందుకే ఈ ప్రైవేటీకరణ కుట్ర జరుగుతోంది. ప్రైవేటు వారు ఎవరు అయినా లాభాలు కోసం చూస్తారు గానీ, కార్మికుల వైద్యం కోసం ఆలోచించరు. నేషనల్ హైవే ప్రక్కన ఉన్న విలువైన భూమి కొట్టేయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప మన మీద ప్రేమ కాదన్నారు.




## మునగపాక జనవానిలో దరఖాస్తుల స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్



మునగపాక ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ తెలిపారు, బుధవారం మునగపాక క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పలు గ్రామాల సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు, పలు సమస్యలను ఎమ్మెల్యే అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించారు, మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు హాజరై నారు, ఈ కార్యక్రమంలో మండల జనసేన టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, ఎస్ ఐ పి ప్రసాద్ రావు ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, జేఈ ఎం ఎన్ గులాబ్, ఆర్డబ్ల్యూసీ ఏఇ మానస , పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ విమలగిరి, పలు శాఖల అధికారులు, జనసేన నాయకులుపాలిపిని సత్యనారాయణ, కాళ్ళ చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్, కర్రి వాసు, వీర మహిళ సరోజిని, కొయిలాడ గంగాధర్, ఎల్లపు సంతోష్, పల్లి నరసింగరావు, ఉలింగల వరాసత్య, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఈనెల 13న ఎంట్రన్స్ పరీక్షలు

గొలుగొండ ఏప్రిల్ 9 మేజర్ ఇస్

గొలుగొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో5 తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ప్రవేశానికి ఇప్పటికే ఆన్లైన్ చేసుకున్న విద్యార్థులు పరీక్షలకు హాజరవాల్సి ఉందన్నారు. ఐదో తరగతి విద్యార్థులు 13వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు పరీక్షా సమయంగా నిర్ణయించారని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సమయానికి పరీక్షకు హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేందుకు వెబ్ సైట్ ని కూడా తెలియపరుస్తూ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ప్రిన్సిపల్ కోటేశ్వరరావు విలేకరుల సమీవేషం తెలియపరిచారు

### గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఈనెల 13న ఎంట్రన్స్ పరీక్షలు

గొలుగొండ ఏప్రిల్ 9 మేజర్ ఇస్ గొలుగొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో5 తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ప్రవేశానికి ఇప్పటికే ఆన్లైన్ చేసుకున్న విద్యార్థులు పరీక్షలకు హాజరవాల్సి ఉందన్నారు. ఐదో తరగతి విద్యార్థులు 13వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు పరీక్షా సమయంగా నిర్ణయించారని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సమయానికి పరీక్షకు హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేందుకు వెబ్ సైట్ ని కూడా తెలియపరుస్తూద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ప్రిన్సిపల్ కోటేశ్వరరావు విలేకరుల సమీవేషం తెలియపరిచారు

### ఈనెల 13న బిఆర్ అంబేద్కర్ బాలికలగురుకులం ప్రవేశ పరీక్షలు



నక్కపల్లి: నక్కపల్లి బిఆర్ అంబేద్కర్ బాలికలగురుకులం ప్రవేశాల కొరకు ఐదో తరగతి ఇంటర్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఈ నెల 13న పరీక్ష నిర్వహిస్తున్నామని నక్కపల్లి బాలికల గురుకులం ప్రిన్సిపాల్ సువర్ణ కుమారి తెలిపారు. నక్కపల్లి బాలికల గురుకులంలో 13న ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఐదో తరగతి వారికి, మధ్యాహ్నం 2 నుంచి నాలుగున్నర వరకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.

### పాఠశాల విద్యార్థులకు ఆటవస్తువులు అందజేసిన

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



నర్సీపట్నం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటీ రెండో వార్డు బీసీ కాలనీలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శ చింతకాయల విజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై మాట్లాడిన విజయ్ వారికి ఆటవస్తువులు కావాలా అని ప్రశ్నించారు. విద్యార్థులు అవును అని ఆనందంతో స్పందించగా, వెంటనే ఆటవస్తువుల లిస్టును సిద్ధం చేయించారు. తన మాటకు కట్టుబడి, రెండవ రోజే టిడిపి ఇన్చార్జ్ లాలం మురళి, వార్డు పెద్దలు చేతుల మీదుగా ఆటవస్తువులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలు ఎంతో ఆనందంతో "థ్యాంక్ యూ విజయ్ అన్నా" అంటూ హర్షాతిరేకాలతో ధన్యవాదాలు తెలిపారు.

## సిపిఐ గొలుగొండమండల లో సమావేశం

### జి.రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నాగిరెడ్డి రామ నాయుడు



గొలుగొండ ఏప్రిల్ 9 మేజర్ న్యూస్గొలుగొండ మండలంలో కృష్ణా దేవి పేట గ్రామంలో సిపిఐ కార్యవర్గసమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ ప్రస్తుత దేశ రాజకీయాలు కులాల,మతాల పైన రాజకీయ అంశంగా బిజెపి, ఆర్ ఎస్ ఎస్ చాప కింద నీరులా మతోన్మాద దాడులు అణగారిన కుటుంబాలపై కుల వివక్ష ద్వారా దాడులు చేయడం చాలా దుర్మార్గమని ఘాటుగా విమర్శించారగత వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలలో కొంతమందికి వివక్ష చూపి కార్యకర్తలు జీవిత కాలం ఒకే ప్రభుత్వం కొనసాగుతుందన్నట్టుగా పథకాల, రైతు సమస్యల పైన ఎన్నో ఇబ్బంది పెట్టి పక్షపాతం చూపారు.కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ పాలన కి మెరుగైన ధీటిలో పేద మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అత్యవసర వస్తువుల అధిక ధరలు పెరగాకుండా సమాంతర పరిపాలన కొనసాగిస్తూ ప్రజలు మన్నలు పొందాలని అన్నారడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం పై బిజెపి, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంలో నడవాలని అమిత్ షా లాంటి దేశద్రోహులు విమర్శలు చేస్తూ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులందరికీ ఉందని 11-04-2025 శుక్రవారం నర్సీపట్నం కృష్ణా ప్యాలస్ లో ?రాజ్యాంగం పరిరక్షణ సదస్సు నిర్వహించడం జరుగుతుంది విద్యార్థులు,యువజనలు మేధావులు కులం,మతం తేడా లేకుండా మానవజీవనశైలంతా ఒకటే అనే భావన కలిగిన ప్రతి పౌరులు కూడా ఈ సదస్సుకు తరలి రావాల్సిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సదస్సు నిర్వహించడం జరుగుతుంది అని పిలుపునివ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ, మండల కార్యవర్గ సభ్యులు మేకా భాస్కర్ రావు, డి దుర్గ భవాని, గోల్కొండ సత్యనారాయణ,మర్రి అప్పలనాయుడు,సరే వెళ్లి చిరంజీవి, బాబులు ,సత్యనారాయణ, జమీలు,బాబ్జి, దొర, రాంబాబు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## సత్తా ఉన్న నాయకుడు అయ్యన్న తోనే అభివృద్ధి సాధ్యం



నర్సీపట్నం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్బీ

కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి స్థానికంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు వంటి సత్తా నాయకులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా 27వ వార్డు శివపురంలో చేపట్టిన పలు రోడ్లు, డ్రైనేజీ పనులకు బుధవారం ఆయనతో పాటు మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి కలిసి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ 27వ వార్డులో ఇప్పటివరకు రూ. 45 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ వార్డులో మా కుటుంబానికి అత్యంత ఆత్మీయులున్నారు. మేమంతా కష్టసమయంలో ఉన్నప్పుడు వీరంతా మాకు అండగా నిలిచారని కొనియాడారు. గత ప్రభుత్వ హాయాంలో రోడ్లు వెడల్పు పేరుతో మున్సిపల్ నిధులు వ్యయం చేసి, దుబారా చేశారన్నారు. అదే సమయంలో శివపురం సమీపంలో ఉన్న కల్వర్టు దెబ్బతింటే తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కల్వర్టు స్థానే కొత్త నిర్మాణానికి రూ. 50లక్షల నిధులు కేటాయించారని, ఆ పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయన్నారు. అదేవిధంగా వార్డులో ఉంటే తలుపులమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని సైతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం ఎటువంటి ఎన్నికలు లేకపోయినా, పట్టణ అభివృద్ధిని కాంక్షించి చేస్తున్న ఈ పర్యటనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 27వ వార్డ్ కౌన్సిలర్ కాశీరత్నం, పైలాగోవింద్, తాతీలు మాస్టారు, ఇతర వార్డ్ కౌన్సిలర్ లు, వార్డుమహిళలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం గిరిజన ముద్దుబిడ్డ లోహిత్..

### అరకు ఎంపీ తనుజరాణి... లోహిత్ ను అభినందించిన అరకు ఎంపీ..



డుంబ్రిగుడ, ఏప్రిల్ 09,మేజర్ న్యూస్ :-

మట్టిలో మాణిక్యం గిరిజన ముద్దుబిడ్డ లోహిత్ అని అరకు ఎంపీ తనుజరాని అన్నారు.ఇటీవల విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం యూనివర్సిటీ జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో సత్తా చాటిన శెట్టి లోహిత్ జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న అరకు ఎంపీ డుంబ్రిగుడ మండల కేంద్రంలో ఓ శుభకార్యానికి హాజరైన అనంతరం శెట్టి. లోహిత్ ను అరకు ఎంపీ తనుజరాని కలసి అభినందించారు. లోహిత్ సాధించిన అనేక పథకాలను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోహిత్ మట్టిలో మాణిక్యమని, ఇటువంటి క్రీడాకారుడు అనేక పోటీల్లో పాల్గొని అనేక బంగారు పతకాలు సాధించి లోహిత్ దేశానికే ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ముందుకెళ్లడానికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న నేరుగా సంప్రదిస్తే అన్ని విధాలుగా క్రీడల్లో ప్రోత్సాహం అందించడానికి ఖచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తామని ఆమె చెప్పారు.

## పుట్టిన పిల్లలకు ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



**బొబ్బిలి రూరల్, ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** మహిళలు తమ కడుపులో ఉన్న బిడ్డ నుంచి రెండు సంవత్సరాల వరకు ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిఓ విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు బుధవారం మండలం లోని శివడవలస గ్రామం లో పోషణ పక్వాడ్ ప్రోగ్రామ్ అంగన్వాడి సెంటర్ లో జరిపించడం జరిగింది. అలాగే తల్లులకు 1000 డేస్ కేర్ గురించి అంటే తల్లి గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారము గురించి చెప్పటమైనది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ఏఎన్ఎం మహిళా పోలీస్ తల్లులు అంగన్వాడి టీచర్స్ సెక్టార్ సూపర్వైజర్ హాజరయ్యారు.

## ప్రజల ఆర్థిక పరిస్థితిని కృంగతీస్తున్న గ్యాస్ ధర, విద్యుత్ ఛార్జీల బాదుడు




**రామభద్రపురం, ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** కేంద్రం మోడీ ప్రభుత్వం సామాన్యులపై మరో భారం మోపింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీల ఎల్పిజి సిలిండర్ పై 50/- రూపాయలు పెంచుతూ వినియోగదారులపై భారం మోపింది. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని గొల్లల పేటలో నిరసన తెలియజేస్తూ సిపిఎం పార్టీ మండల నాయకులు బలస శ్రీను ,లంక ఈశ్వర్ రావు,లంక తిరుపతి, లంక లక్ష్మీ ప్రజలు డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యవసరమైన గ్యాస్ ధర పెంచడం ప్రజల నెత్తిన బండవేయడమేనని అన్నారు. నిత్యావసర ధరలు, కరెంటు చార్జీలు తో పాటు గ్యాస్ ధరలు పెరగడం వలన ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారని అన్నారు. ప్రజల ఆదాయాలు రోజురోజుకీ దిగజారిపోతున్నాయని కార్మికుల వేతనాలు పెరగడం లేదని కూలి దొరక్క ప్రజలు పూటగడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం గ్యాస్ ధర పెంచడం దుర్మార్గమని అన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్లకు వేల, లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు సామాన్యులపై ధరల మోపడం ఇంతకంటే ప్రజా ద్రోహం ఇంకొకటి లేదని అన్నారు. తక్షణమే పెంచిన ధరలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వెనక్కి తీసుకోవాలి: ముvvల



**విజయనగరం, ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరపై 50 రూపాయలు పెంచడం వల్ల సామాన్య వినియోగదారులు, ప్రధానమంత్రి ఉజ్వల యోజన క్రింద లబ్ధిదారులకు ఆర్థిక భారం వేయడం దుర్మార్గమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ముvvల శ్రీనివాసరావు తెలిపారు. అలాగే డీజిల్, పెట్రోల్ పై రెండు రూపాయలు చొప్పున పెంచి ఎక్సైజ్ సుంకం వలన సమాజంలోని పేద,మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని తక్షణమే పెంచిన ఎక్సైజ్ సుంకాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముvvల శ్రీనివాసరావు బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్, పిసిసి అధికార ప్రతినిధి (మాజీ) డిమాండ్ చేశారు గత 15 నెలల్లో ఇది 9వసారి ధరల పెంపు జరిగిందని అంతర్జాతీయ మార్కెట్లో ముడిసరుకు ధరలు 41 శాతం తగ్గినప్పటికీ ఆ లాభాలను ప్రజలకు అందించకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని, పేద, మధ్యతరగతి ప్రజలపై భారాన్ని మోపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఏదైతే ఎల్పీజీ,పెట్రోల్,డీజిల్ పై పెంచిన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దాత దాతృత్వం దేవాలయాల నిర్మాణానికి మణిహారం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** సమాజ హితమే పరమావది గా భావిస్తున్న కోట్ల రఘు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా తన వంతు హార్దిక సహకారాన్ని అందిస్తూనే ఉన్నారు. మండలంలోని కొవ్వాడ పంచాయతీకి చెందిన సర్పంచ్, జనసేన నాయకుడైన కోట్ల రఘు ఇప్పటికే ప్రజాహిత కార్యక్రమాలతో పాటు మానవీయ కోణంలో కూడా అనారోగ్య వ్యాధిగ్రస్తులకు హార్దిక సహకారాన్ని అందిస్తూ వస్తున్నారు. వీటితోపాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ఆర్థిక సహాయాన్ని చేస్తూ తన భక్తి భావాన్ని చాటుకుంటున్నారు. తాజాగా ఎరుకొండ గ్రామంలో షిరిడి సాయి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారాన్ని అందించాలంటూ ఆ గ్రామానికి చెందిన కమిటీ నిర్వాహకులు కొవ్వాడలో ఉన్న సర్పంచ్ కోట్ల రఘును బుధవారం ఆశ్రయించారు. దీనితో సర్పంచ్ రఘు స్పందించి షిరిడి సాయి ఆలయ నిర్మాణానికి తన వంతు సాయంగా రూ.30 వేల నగదును ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ బి గణేష్ వెల్లడించారు. మండలంలోని సతివాడ మోడల్ స్కూల్ లో సంకల్ప ప్రచార రథంతో గంజాయి వల్ల కలిగే దుష్ప్రయోజనాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత గంజాయికి బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలు, హనీ ట్రాప్, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మూర్తి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.




# తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 09 , మేజర్ న్యూస్:** ఈ వేసవిని దృష్టి లో పెట్టుకొని ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ., సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి, పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందని తెలిపారు. సాగు నీరు, తాగు నీరు సరఫరా చేయడానికి పూర్తి స్థాయి లో నిధులు కేటాయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో తాగునీరు, పింఛన్లు, విద్యుత్, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్యం, గృహ నిర్మాణం తదితర అంశాల పై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు వివరించారు. ఎన్.టి.ఆర్. బరోసా పింఛన్లు అర్హులైన అందరికీ ఇవ్వాలనే కృత నిశ్చయం తో ప్రభుత్వం పని చేస్తోందని, అయితే మంచం పట్టిన వారికీ, వికలాంగులకు పారదర్శకంగా వెరిఫై చేసి నిజమైన అర్హులకు అందజేయాలనే వెరిఫికేషన్ చేయడం జరుగుతోందన్నారు. నవంబర్ కన్నా ముందు చనిపోయిన వారికీ కూడా పించన్ అందజేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు.

ఉపాధి హామీ వేతన దారులకు వేతనాల బకాయిలు చెల్లించాలని సభ్యులు కోరిన మేరకు మంత్రి స్పందిస్తూ జనవరి 14 వరకు వేతనాలను చెల్లించడం జరిగిందని, ఈ నెల 13, 14 తేదీలలో మిగిలిన బకాయిలు కూడా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి పనులు పంచాయతీ తీర్మానాలతో జరగడం లేదని , పనుల నాణ్యత తక్కువగా ఉందని సభ్యులు చర్చించగా జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందిస్తూ గ్రామ సభల్లో తీర్మానం చేసిన పనులనే చేపట్టడం జరుగుతుందని, నాణ్యత విషయం లో ఎక్కడైనా జరిగితే ప్రత్యేకంగా తన దృష్టికి తెస్తే స్వయంగా తనిఖీ చేస్తానని కలెక్టర్ తెలిపారు . అలాగే జిల్లాలో ఎవ్వరికీ ఏ సమస్య ఎదురైనా మండల స్థాయి లో గానీ, జిల్లా స్థాయి లో గానీ అధికారుల దృష్టికి తేవాలని, పరిష్కరించడానికి అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశం లో మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఎమ్మెల్సీలు పి వి వి సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు),ఇందుకూరి రఘురాజు , రాష్ట్ర తూర్పు కాపు చైర్మన్ పాలవలస యశస్విని ,జడ్పీ సీఈవో బెహరా వెంకట సత్యనారాయణ ,ఉమ్మడి విజయనగరం జిల్లా జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ నియోజకవర్గానికి విజన్ ప్లాన్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 09 , మేజర్ న్యూస్ :** భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా ప్రతీ నియోజకవర్గానికి విజన్ ప్లాన్ రూపొందించాలని విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కోరారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. స్వర్ణాంధ్ర-2047 కెపాసిటీ బిల్డింగ్ పై విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల అధికారులకు రెండు రోజుల వర్క్‌షాప్ బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రారంభమయ్యింది. ఈ వర్క్‌షాప్‌కు హాజరైన కలెక్టర్లు అంబేద్కర్, శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాకు సంబంధించి డ్రాఫ్ట్ ప్లాన్‌ను రూపొందించడం జరిగిందని, అలాగే నియోజకవర్గాలకు కూడా ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, నియోజకవర్గ ఎంఎల్ఏల సలహాలను కూడా పరిగణనలోకి తీసుకొని ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాల భౌగోళిక పరిస్థితిని బట్టి వ్యవసాయ, అనుబంధ రంగాల్లోనే ప్రగతికి ఎక్కువగా అవకాశం ఉంటుందని అన్నారు. విజయనగరం జిల్లాలో సుమారు 6,500కు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేయడం ద్వారా పారిశ్రామికంగా కూడా అభివృద్ధికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అంబేద్కర్ చెప్పారు. భోగాపురం విమానాశ్రయం పూర్తి అయితే పారిశ్రామిక, సేవా రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని అన్నారు. విజన్ 2047 డాక్యుమెంట్ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, అన్ని నియోజకవర్గాలకు ఒకే ప్రణాళిక పనిచేయదని, అక్కడి క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ప్రాథమిక రంగంలో ఉద్యాన పంటలు సాగును విస్తరించడం, పశు సంపదను వృద్ధి చేయడం తదితర చర్యలను సూచించారు. పండ్లు, కూరగాయల సాగుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సూచలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ వర్క్‌షాప్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా సమగ్రంగా అధ్యయనం చేసి, నిర్ణీత గడువులోగా నియోజకవర్గాలకు ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### -మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్



ఆమదాలవలస, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పెన్షన్లు రేషన్ కార్డులు ఇల్లు ఇంటి స్థలాలు రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర పలు రకాల సమస్యలపై సుమారు 100కు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ప్రజలకు జవాబుదారీగా ఉంటామని అన్నారు. గ్రామాలలో పల్లె పండుగ పేరుతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అలాగే పట్టణాలలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలలోనే ఎమ్మెల్యే రవికుమార్ అత్యధిక నిధులను తీసుకువచ్చి అభివృద్ధికి తెర లేపారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కంకణ బద్ధుడై నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమన్వయ కార్యదర్శి మొదలవలస రమేష్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి సనపల డిల్లేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూక రాజు, గొండు రమణ, నాగళ్ళ మురళీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సరుబుజ్జిలి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సరుబుజ్జిలి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్

సరుబుజ్జిలి మండల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల యరగాం ఫీడర పరిధిలో మరమ్మత్తులు, చెట్టుకొమ్మలు తొలగింపులు పనుల వలన శుక్రవారం విద్యుత్ సరఫ రాకు అంతరాయం కలుగు తుం దని విద్యుత్‌శాఖ ఈఈ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తె లిపారు. ఈ విద్యుత్ సరఫరా అంతరాయం వలన గోనె పాడు, బప్పడం, కూనజ మ్మన్న పేట, కా గితాపల్లి, తెలికి పెంట, పాత పాడు, యరగాం, సుబ్బపేట, పెద్ద సవలాపురం గ్రామాలకు శు క్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వం కు విద్యుత్ సరఫరాకు అంత రా యం కలుగుతుందన్నారు. ఈ అం తరాయానికి వినియోగదా రు లు సహకరించాలని సూచిం చారు.

# జిల్లాలో బీజేపీ బలోపేతానికి సిరిపురం శ్రీకారం

### పాతపట్నం నియోజకవర్గం నుండే ప్రారంభం. కియాశీల కార్యకర్తలకు దశాదిశ నిర్దేశం చేసిన జిల్లా రధ సారధి.




కొత్తూరు ఏప్రిల్ 09(మేజర్ న్యూస్)శ్రీకాకుళం జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేసేందుకు జిల్లా రధ సారధి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పాతపట్నం నియోజక వర్గం లో మండల పార్టీ అధ్య క్షులు బూత్ కన్వీనర్లు, క్రియాశీల కార్యకర్తల తో సవీ క్షా సమావేశం ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధి కి దశాదిశ నిర్దేశం చేశారు. జిల్లా పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత కార్యకర్తలు, గ్రామస్తాయి నాయకులకు మనోధైర్యం కలిగించే విధంగా గా జిల్లాలో విస్తృత పర్యటన లు చేసి పార్టీ పటిష్టత కార్యకర్తలను కార్యన్మోఖులుగా తీర్చి దిద్ధుతున్నారు. జిల్లా సారధి తన స్వంత నియోజకవర్గం నుండే చర్యలకు సిరిపురం శ్రీకారం చుట్టారు .పాత పట్నం నియోజకవర్గం అభివృద్ధి కి ఎటువంటి చర్యలు చేపట్టాలో సమావేశంలో పలువురు అభిప్రాయాలు అడిగి తెలుసు కొన్నారు. 2014 మోడీ రాకతో బీజేపీ దూ కుడు గా ముందుకు సాగుతోందని, ముఖ్యంగా యువత పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. 2014 నుండి బీజేపీ తన ప్రయాణం గ్రామ స్థాయిలో బూత్ లెవెల్ వరకు చేరుకొందని అన్నారు. గ్రామ స్థాయిలో క్రియాశీల కార్యకర్తలు పార్టీ కి వెన్నెముఖ వంటి వారని, అన్నారు. పాతపట్నం లో బీజేపీ కి కేడర్ ఉన్న నడిపించే నేతలు లేకపోవడం వల్ల పార్టీ స్థబ్దగా ఉందన్న అభిప్రాయం పార్టీ లో సర్వత్రా వ్యక్తమౌతోంది. అభివృద్ధి కార్యక్రమాలఅమలు లో కూటమి లో బీజేపీ భాగస్వామ్య పార్టీయే నని, నిధులు పంపిణీలో తమ అభిప్రాయం తీసుకోవాలని పలువురు మండల స్థాయి నేతలు జిల్లా అధ్యక్షులు సిరిపురం వద్దకు తీసుకొని వెళ్లి నట్లు తెలిసింది. నామినేటెడ్ పదవులు ఎంపిక లో ఏక పక్ష నిర్ణయాలు తీసుకోకుండా బీజేపీ కార్యకర్తలు, నాయకులు అభిప్రాయాలు తీసుకొంటే పార్టీ బలోపేతం అయ్యే అవకాశాలు ఉంటాయని సమీక్షా సమావేశంలో పలువురు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈశ్వరాలయం గోడలు పై ఏస్తు క్రీస్తు మతం రాతలు పై బీజేపీ స్పందించిన తీరు పై సమావేశం లో సర్వత్రా హర్షం వ్యక్తమైనట్లు పార్టీ వర్గాల సమాచారం. సమస్యలు పరిష్కారం కోసం బీజేపీ జిల్లా నాయకత్వం మీవెంట ఉంటుందని జిల్లా సారధి ఇచ్చిన భరోసా కార్యకర్తల్లో నూతనోత్సాహం కన్పించింది.

## రాష్ట్ర హోంమంత్రికి ఘన స్వాగతం



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్

రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం విచ్చేసిన సందర్భంగా ఎస్పీ కార్యాలయం వద్దస్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ పుష్పమాలలు, ఇచ్చి శాలువ తో సన్మానించి స్వాగతం పలికారు వీరితోపాటు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ మరియు నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం పరిధిలో తోటాడ, దూసి, అక్కి వరం, వంజంగి తదితర గ్రామా లకు శుక్రవారం విద్యుత్ సరఫ రాలో అంతరాయం కలుగు తుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లో విద్యుత్తు లైన్లు మరమ్మత్తులు, చెట్లు కొమ్మల తొలగింపు వలన శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా లో అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన

# యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



పోలాకి, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్:

పోలాకి మండలం సత్తారావు పేట లో అనారోగ్యం తో బాధపడుతున్న నంబాల శ్యామలరావు , పైల భీమారావు, కణితి సంజీవమ్మను అలాగే ఇటీవల స్వర్గస్తులైన బొడ్డేపల్లి అప్పారావు ,కిల్లి సరోజనమ్మ , కుటుంబ సభ్యులను పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాలిన నాగేష్ , సర్పంచ్లు కనపల శేఖర్ రావు, చింతు రాఘవ , తమ్మినేని వెంకటమ్మ వారధి మోహనరావు మాజీ డైరెక్టర్ బబ్బాది ఈశ్వరరావు , మండల డాక్టర్ సెల్ అధ్యక్షులు గురువు బాలకృష్ణ, హనుమంతు రామారావు , తమ్మినేని ప్రసాద్ , యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్ , కనపల అరవింద్, చింతాడ భీమారావు , చింతాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన వీఆర్ఎలకు పదోన్నతి కల్పించాలి



**పలాస,ఏప్రిల్ 09,మేజర్ న్యూస్:** అర్హులైన వీఆర్ఎలకు వీఆర్ఓలుగా పదోన్నతి కల్పించాలని వీఆర్ఏ ల సంఘం జిల్లా అధ్యక్షుడు త్రినాధరావు,జిల్లా కార్యదర్శి కె రమణ మూర్తి డిమాండ్ చేశారు.పలాస ఆర్డీవో కార్యాలయంలో ఎఓ పాపారావుకు బుధవారం వీఆర్ఏ లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పే స్కేల్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. నామిని వీఆర్ఎలను రెగ్యులర్ వీఆర్ఎలుగా గుర్తించాలని కోరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మణరావు కార్యదర్శి బి తిరుపతి రావు,ఉపాధ్యక్షుడు సిహెచ్ సింహాచలం,వెంకట్రావు,బైరాగి,బాను కుమారి, రేణుకా ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సనాతన సాంప్రదాయంలో దేవాలయాలకు ఓ ప్రత్యేకత ఉంది: ఎమ్మెల్యే శంకర్



**గార , ఏప్రిల్ 09, మేజర్ న్యూస్:** వమరవెల్లి పంచాయితీ సిలగాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాం జనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ సనాతన సాంప్రదాయంలో దేవాలయాలకు ఓ ప్రత్యేకత ఉంది. స్వామివారికి విగ్రహ ప్రతిష్ట, ఎంత వైభవంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి విశేషంగా భక్తుల పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవుతున్నారని అన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విశేషంగా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గర్భిణీలకు పౌష్టిక ఆహారం పంపిణీ



ఆమదాలవలస, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్

సత్య సేవా సమితి మెట్టెక్కివలస శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు ఆహారాన్ని అందించారు. ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలు మెట్టెక్కి వలస అర్బన్ హెల్త్ కేంద్రానికి వైద్య పరీక్షల కోసం వస్తుంటారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా సత్య సేవ సమితి ఆమదాలవలస కన్వీనర్ కన్నేపల్లి వెంకట కామావధానులు నేతృత్వంలో బి ఆర్ నగర్ కు చెందిన కన్నా లక్ష్మి సౌజన్యంతో సత్యసాయి సేవా సమితి సభ్యులు బుధవారం ఆసుపత్రి వద్ద గర్భిణీలకు ఆహారాన్ని అందించారు. దాదాపుగా 70 మందికి ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు జి మల్లేశ్వరరావు కె.ప్రహ్లాదరావు, డాక్టర్ పి. తాతయ్యలు కె.మల్లేశ్వరరావ్, ఐ.ప్రబారాణి ఎం. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# అక్రమ విద్యుత్ వినియోగంపై విజిలెన్స్ ఉక్కుపాదం!







**మెరకముడిదాం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** మండలంలో బుధవారం విద్యుత్, విజిలెన్స్ అధికారులు, చిట్టితల్లి, రమణలు సంయుక్తంగా వ్యవసాయ రైతులు అక్రమ విద్యుత్ వినియోగ కనెక్షన్లు పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 39 మంది రైతులు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. అనంతరం మెరక ముడిదాం ఏ.ఈ దివాకర్ తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిట్టితల్లి, రమణలు మాట్లాడుతూ రైతుల అవసరం మేరకు విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ అవసరమైన రైతులు అవసరమైన ధ్రువపత్రాల తో టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి కాల్ చేసి విద్యుత్ కనక్షన్ కొరకు నమోదు చేసుకోవాలని వీరు సూచించారు. ఇలా అక్రమంగా విద్యుత్తు వినియోగించడం వల్ల అనేక ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నాయని ఈ విషయాన్ని రైతులు గుర్తించాలన్నారు. దీంతో సక్రమంగా విద్యుత్ వినియోగించే రైతులకు సరఫరా అందించలేక పోతున్నామని అన్నారు. ఇప్పటికైనా అక్రమ వినియోగదారులు మేల్కొని అక్రమ విద్యుత్ కనెక్షన్లను రెగ్యులైజేషన్ చేసుకోవాలని కోరారు. ఇకపై సక్రమంగా విద్యుత్ సరఫరా పొందని వారిపై మరిన్ని దాడులు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే వాలంటరీ డిస్క్లోజర్ స్కీములో భాగంగా గృహ వినియోగదారులకు అడిషనల్ లోడ్ నిమిత్తము 50 శాతం రాయితీ కలదు అన్నారు. ఒక కిలోవాటుకు 2400 గాను 1200 మాత్రమే ఈపీడీసీఎల్ వెబ్సైట్లో చెల్లించి లోడ్ ను క్రమబద్ధీకరించుకొనే సువర్ణ అవకాశం ఉందని, దీనిని సద్వినియోగపర్చుకోవలసిందిగా వీరు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.చిట్టి తల్లి , బి.వి రమణ మరియు అసిస్టెంట్ ఇంజనీర్లు కె. దివాకర్, వై సూర్య ప్రభాకర్, ఎస్ సన్యాసి నాయుడు, రవికుమార్ విజయ్ కుమార్ విజిలెన్స్ కానిస్టేబుల్ మరియు మెరకముడిదం మండల విద్యుత్ సిబ్బంది, సీనియర్ లైన్ మెన్లు పల్లి . రమణ, వెంకటనాయుడుతోపాటు జె ఎల్ ఎం లు పాల్గొన్నారు .

## ప్రణాళిక ప్రకారం పని చేయడంతో ఉత్తమైన ఫలితాలు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** జియ్యమ్మవలస మండలంలోని పరజపాడు గ్రామంలో సర్పంచ్ గుండ్రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో 2025 సంవత్సరం వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక సర్వే గురించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయానికైనా, విద్యారంగానికి అయినా మరే ఇతర రంగాలకైనా ఒక ప్రణాళిక ప్రకారం పనులు చేసినప్పుడు ఉత్తమైన ఫలితాలు సాధించడం జరుగుతుందని, అందుకు కార్యకర్తల కూడా వ్యవసాయ అనుబంధ సంస్థలు సహకారంతో ఉమ్మడి ప్రణాళిక తయారుచేసి ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. అలాగే రైతుల యొక్క పూర్తి స్థాయి విస్తీర్ణంలో నవధాన్యాలు వేసుకునేటట్లు మరియు వారి యొక్క ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల పోషకాలు లభించేటట్లు చేయవలసిన అవసరం ఉందని, ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలన రైతులు సద్వినియోగం చేసుకొని అర్థిక అభివృద్ధి చెందేటట్లు చేయాలని, అందుకు తమ వంతు కూడా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విదానాలు అవలంబించడం వలన కలిగే ప్రయోజనాలు గురించి ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులలో చిరుధాన్యాలు మరియు ఆరు తడి పంటలు,శ్రీ పద్ధతిలో వరి, రాగులు వేయడం ,వాణిజ్య పంటలు వేయడం వలన రైతులు త్వరితగతింగా ఆర్థిక అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ జి.అన్నపూర్ణ, వి ఏ ఏ సూర్య తేజ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జి. స్వామినాయుడు, బి ధనుంజయరావు, త్రినాధ సింహచలం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు శ్రేయస్సుకై అంకిత భావంతో వైద్య సేవలందించాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** గర్భిణీల ఆరోగ్య శ్రేయస్సుకై అంకిత భావంతో వైద్యసేవలు అందించాలని, అదేవిధంగా గర్భిణీల్లో రక్తహీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిఎంఎస్ఎంఎ కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈసం దర్భంగా గర్భిణీలకు అన్ని రకాల రక్తపరీక్షలు చేయడంతో పాటు, గర్భిణీలకు అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మాతా శిశు సంరక్షణ కార్డులో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించి నివేది కలు హెచ్చు, తగ్గులు గుర్తించి గర్భిణీల ఆరో గ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భిణీల్లో జ్వర లక్షణాలు గుర్తిస్తే హైరిస్క్ గా పరిగణించి సత్వరమే సమాచారం ఇవ్వాలన్నారు. డీహై డ్రేషన్ కు గురికాకుండా ఎక్కువగా నీరు, ద్రవరూప ఆహారాన్ని తీసు కోవాలని గర్భిణీలకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీలు రక్తహీనత, హైరిస్క్ సమస్యలకు గురికాకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ విజిటర్ చింతాడ ఉదయ కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ పొన్నగంటి శ్రీనువాసరావు, అంగన్వాడి వర్కర్లు, పల్ల కృష్ణవేణి, మహంతి పద్మ, మూడడ్ల స్వాతి, ఆశకార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబీనాయనతో పంచాయితీ రాజ్ & ప్రాజెక్ట్స్ డిపార్ట్మెంట్ డీఈలు భేటీ



**బొబ్బిలి, ఏప్రిల్ 09: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాలలో ఉన్న అన్ని గ్రామాల రోడ్ల కనెక్టివిటీ పై పిఆర్ డిఈ మరియు ప్రాజెక్ట్స్ డిఈ లతో బుధవారం కోటలో ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు బొబ్బిలి నియోజకవర్గం లో ఉన్న అన్ని గ్రామాల కు రోడ్ల అనుసంధానం (కనెక్టివిటీ) ఉండాలనే సంకల్పంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బేబీనాయన పిఆర్ డిఈ మరియు ప్రాజెక్ట్స్ డిఈ లతో చర్చించడం జరిగింది. గత ఐదు సంవత్సరాల లో ఎటువంటి రోడ్ల నిర్మాణం చేపట్టలేదని, మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు హయాములో మంజూరైన పనులను కూడా గత ప్రభుత్వం విస్మరించడంతో, దాదాపు 43 గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు లేనట్లు తెలుస్తోంది. రాబోవు ఆర్థిక సంవత్సరంలో (2025-26) లో మొదటి విడతగా ఒక 16 గ్రామాల మధ్య పక్కా రోడ్ల నిర్మాణం జరిగేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించగా, అందుకు సుమారు రూ20 కోట్లు కేటాయించవలసి ఉంటుందని అధికారులు అంచనా తెలిపారు. మిగతా నాలుగు సంవత్సరాలలో మలి విడతలలో మిగిలిన గ్రామాలకు కూడా కనెక్టివిటీ రోడ్ల కొరకు కావాల్సిన నిధుల వివరాలు తయారు చేయమని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు, నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో ఇంటర్నల్ రోడ్లు, కాలువ నిర్మాణాల కోసం మరొక రూ. 20 కోట్లకు అంచనాలు తయారు చేశారు. ఈ సంవత్సరానికి రూ. 40 కోట్లతో ప్రతి గ్రామంలో రోడ్లు, కాలువలు నిర్మించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలనే సంకల్పంతో గౌరవ ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన సంబంధిత మంత్రి తో చర్చించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రోగనిరోధక శక్తి పెంపుదలతో వ్యాధులకు దూరం

**నెల్లిమర్ల, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** రోగనిరోధక శక్తి పెంపుదలతో వ్యాధులకు దూరంగా ఉండొచ్చని వరల్డ్ అలెర్జీ అధ్యక్షులు డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ అన్నారు. బుధవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మెడికల్ స్కిల్స్ అనే వర్క్ షాపును వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ మాట్లా డుతూ రానున్న కాలంలో వివిధ రకాల వ్యాధులకు మాత్రలు, ఇంజెక్షన్లు బదులుగా ఇమ్యూనో థెరపీ డ్రగ్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇతర దేశాలలో ఆ విధానం కొనసాగుతుందన్నారు. ఇదిలా ఉండగా అనేక వ్యాధులను నియంత్రించాలంటే ఇమ్యూనో థెరపీ డ్రగ్స్ చికిత్స కీలక పాత్ర పోషించనుందన్నారు. వ్యాధుల నియంత్రణకు యాంటిజన్, యాంటిబాడీల ప్రతి చర్యలపై ఆధారపడి ఉంటుందన్నారు. అందువల్లనే కోవిడ్ సమయంలో యాంటిబాడీ కణాలు ఎక్కువగా చనిపోవడం వల్ల రోగనిరోధకశక్తి తగ్గి ఎక్కువ మంది మృత్యువాతపడ్డారని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇమ్యూనాలజీకి ప్రాధాన్యత పెరిగిందన్నారు. అంతేగాకుండా మన దేశంలో వివిధ రకాల అలెర్జీలతో బాధపడుతున్న వారి సంఖ్య 35 శాతం ఉందన్నారు. కాగా, వాటికి చికిత్సనందించే వైద్యులు మాత్రం దేశ వ్యాప్తంగా కేవలం 800 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. త్వరలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం, వరల్డ్ అలెర్జీ ఫౌండేషన్ సంయుక్తంగా మెడికల్ స్పెషలిస్ట్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ అనే కొత్త కోర్సును నిర్వహించనున్నట్టు తెలిపారు. వీటిలో ఉద్యోగావకాశాలు అత్యధికంగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శాంతమ్మ, రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. ఆచార్యులు, డాక్టర్ చైతన్య, ఫోరెన్సి క్, అనస్థీషియా విద్యార్థులు పాల్గొన్నారు.



# చిత్తశుద్ధితో, శక్తి వంచన లేకుండా పనిచేస్తే సమాజంలో గుర్తింపు : జగదీశ్వరి





**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 9 (మేజర్ న్యూస్):** చిత్తశుద్ధితో, శక్తివంచన లేకుండా విధులు నిర్వహిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించి పదవి విరమణ చెందిన డాక్టర్ నల్ల తిరుపతినాయుడు సన్మాన సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ నల్లా తిరుపతి నాయుడు విద్యా శాఖలో డీఈఓగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేయడం బాధగా ఉందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారిగా తిరుపతి నాయుడు జిల్లాలో తనదైన శైలిలో మంచి పనితీరును కనబరచారాని అభినందించారు. తన విధులను అత్యంత సమర్థవంతంగా, బాధ్యతతో నిర్వర్తించేవారని చెప్పారు. అంకితభావం, నిబద్ధతకు తిరుపతి నాయుడు ప్రతిరూపమని పేర్కొన్నారు. నేటి తరం ఉద్యోగులు ఆయన పనితీరును చూసి స్ఫూర్తి పొందాలని కోరారు. జిల్లాలో ఉన్న కొద్దిపాటి సమర్థవంతమైన అధికారుల్లో తిరుపతి నాయుడు ఒకరని కొనియాడారు. జిల్లాలో కేవలం ఐదు నెలలు మాత్రమే డీఈవోగా నిధులు నిర్వహించి అందరి మన్ననలను పొందిన ప్రతిభావంతులు తిరుపతి నాయుడు అని అన్నారు. అనంతరం తిరుపతి నాయుడు దంపతులకు జ్ఞాపికను అందిస్తూ దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీతలు తిరుపతి నాయుడు మాట్లాడుతూ, చేసే ప్రతి ఉద్యోగికి వృత్తి పట్ల అంకితభావం, చిత్తశుద్ధి ఉండాలని అన్నారు.

అందులో భాగంగానే తన పనిలో సంతోషాన్ని వెతుక్కుంటూ విధులను నిర్వహించామని అన్నారు. ఏ వృత్తి లోనైనా సానుకూల దృక్పథం విజయానికి సోపానమని, మాట పడకూడదన్న తపనే తమ విజయానికి కారణమని పేర్కొన్నారు. తనకు చేదోడువాదోడుగా ఉన్న కుటుంబ సభ్యులకు, సహోద్యోగులకు, మిత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. చంద్రశేఖర్, విశ్రాంత ఎంఈఓ సూర్యనారాయణ, ఎంఈఓ 2 భీముడు, పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు మిత్రులు హరి ప్రసాద్, రథో, కృష్ణమూర్తి నాయుడు, ఎస్ఎస్ నాయుడు, యుగంధర్, విద్యా శాఖ సిబ్బంది, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి వెయ్యి రోజుల్లో పోషకాహార ప్రాముఖ్యత



**పార్వతీపురం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా 1000 రోజులు పోషకాహార ప్రాముఖ్యత పై సంరక్షకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడి సూపర్వైజర్ పి. బంగారమ్మ అన్నారు. ఐ సి డి ఎస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పెదబొండపల్లి సెక్టర్ సిహెచ్ వానివలసలో సమరక్షకులతో పోషకాహార అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పై సంరక్షకులు తల్లిదండ్రులు బాధ్యత వ్యవహరించాలన్నారు. వెయ్యి రోజుల పోషణ పై తల్లిదండ్రులు సంరక్షకులు అవగాహన కలిగి ఉండే సకాలంలో అందించాలి. అంగన్వాడి సెంటర్ లో సకాలంలో విధిగా తెరవాలని చిన్నపిల్లలకు , బాలింతలకు, గర్భిణీలకు వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో వేయించాలన్నారు. గర్భిణీలు బాలింతల పర్యవేక్షణకు రోజు గృహ సందర్శన చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజేశ్వరరావు




**నెల్లిమర్ల, ఎప్రిల్ 9, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయులని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు చెప్పారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో బుధవారం చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల నివాళ్ళర్పించారు. పాపారావు మాట్లాడుతూ రాజేశ్వరరావు భూ పోరాటాలు చేసి భూమిలేని నిరుపేదలకు పంచిపెట్టారని చెప్పారు. దేశంలోఒం భూసంస్కరణ చట్టాలు ఈయన చలవే అన్నారు. కార్యక్రమంలో పోలిపల్లి సూరి, ఎడ్ల పైడినాయుడు పాల్గొన్నారు.

## పంచాయతీలు సంపద కేంద్రాల నుండి ఆదాయం సమకూర్చుకోవాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 9,మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీలో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద కేంద్ర తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయమును సమకూర్చుకోవాల్సి ఉందని మండల ఇ ఓ పి ఆర్ డి అన్నారు. మండల పరిధిలోని మరుపెంట, గొట్టివలస,గ్రామ పంచాయతీల్లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఇఓపి ఆర్‌డి ఎల్ గోపాలరావు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయ తీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీల్లో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రా ల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయ తీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరచాల్సి ఉందని తెలి పారు. ఈపరిశీలనలో గ్రామ పంచా యతీ సర్పంచ్ బోను చంద్రినాయుడు, కార్యదర్శిలు పువ్వల శిరీష, మరిశర్ల భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి 13న ఎంట్రన్స్ పరీక్షలు

**సీతానగరం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** మండలంలో జోగింపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో5 తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ప్రవేశానికి అర్హత పరీక్షకు ఈ నెల 13వ తారీకున నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జివిఎస్ మధుబాబు తెలిపారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఐదో తరగతి విద్యార్థులు 13వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు పరీక్షా సమయంగా ఉంటుందని. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సమయానికి పరీక్షకు గంట ముందే హాజరవ్వాలని కోరారు. అలాగే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేందుకు వెబ్ సైట్ ని కూడా https://apbragcet.apcfss.in ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.

## మాజీ సీఎం జగన్‌పై టూటౌన్‌లో ఫిర్యాదు




**విశాఖపట్నం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ :** పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాప్తాడు పర్యటనలో మాట్లాడటాన్ని విశాఖ టీడీపీ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి తప్పుబట్టారు. పౌర భద్రతే ధ్యేయంగా పని చేస్తున్న పోలీసులపై చులకనగా మాట్లాడడం పౌరులుగా ఆవేదన చెందుతున్నామని పేర్కొన్నారు. పోలీసులను దూషించిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విశాఖ టూ టౌన్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ క్లస్టర్ ఇన్‌ఛార్జి విల్లూరి తిరుమల దేవి మాట్లాడుతూ నిజాయితీగా విధులు నిర్వహించే పోలీసులను దూషించడం దారుణమన్నారు. అందుకే జగన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పశుసంవర్ధక శాఖ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా దినకుమార్ ఎన్నిక



**సీతానగరం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** జిల్లా పశు సమర్ధిక శాఖ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా సీతానగరం పశు సమర్ధిక శాఖ ఏడి సిహెచ్ దీన కుమారును జిల్లా జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు పశు వైద్య అధికారులు ఎస్ రామారావు గణేష్ వసంత తో పాటు మిగతా సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## గర్భిణీల్లో రక్తహీనత నివారణ, పీహెచ్‌సీలో ప్రసవాలపై దృష్టి సారించాలి




**పార్వతీపురం ,ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ :** సురక్షిత ప్రసవమే ధ్యేయంగా గర్భిణీలకు వైద్య సేవలు అందజేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. మండలంలో బందలుప్పి, డొకిశీల, పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.గర్భిణీలకు నిర్వహించిన ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షలు, వాటి నివేదికలు రికార్డులు,ఎంసిపి కార్డుల్లో పరిశీలించారు.హీమోగ్లోబిన్ శాతం కొంత మంది గర్భిణీల్లో వృద్ధి చెందకపోవడాన్ని గమనించి అందుకు గల కారణాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు.ఐరన్,కాల్షియం మాత్రలు,పౌష్టికాహారం సరిగా తీసుకుంటున్నారా,లేదా గృహ సందర్శనలు చేసి గమనించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణీలతో మాట్లాడి వారి ఆరోగ్యస్థితి,అందుతున్న వైద్య,అంగన్వాడీ సేవలపై అడిగి తెలుసుకున్నారు.వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పిహెచ్సీలో త్రాగు నీటి లభ్యతను పరిశీలించారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు వైద్య సిబ్బందితో సమీక్షించి రక్తహీనత,హైరిస్క్ గర్భిణీల ఆరోగ్యం మెరుగుకు కార్యాచరణ చేయాలన్నారు.ప్రతీ నెలా పిహెచ్సీలో ఎన్ని సాధారణ కాన్పులు చేపడుతున్నారు రికార్డులో పరిశీలించారు.అన్ని సాధారణ ప్రసవాలు పిహెచ్సీలో జరిగేలా కృషి చేయాలన్నారు.స్టాఫ్ నర్సులకు బ్యాచ్ ల వారీగా జిల్లా కేంద్రంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎస్.బి.ఏ శిక్షణలు పిహెచ్సీ ప్రసవాల మెరుగుకు దోహదపడాలన్నారు.అనంతరం డాక్టర్ జగన్మోహన్ ల్యాబ్,లేబర్ రూమ్,వార్డు పరిశీలించారు.ఆసుపత్రి ఆవరణ,ప్రాంగణాన్ని ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఎన్ఎంకె.తిరుమలప్రసాద్, డా ఐశ్వర్య,డా ధరణి,సూపర్వైజర్లు శ్రీరాములునాయుడు,సత్తిబాబు,శ్రీను,జయ లక్ష్మీ,ఎస్.జయ,శంకర్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఎన్‌జి ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 9 (మేజర్ న్యూస్):** కురుపాం మండలం, గుమ్మలక్ష్మీపురం నుండి పార్వతీపురం వెళ్లే ప్రధాన రహదారిలో కోనగూడ సెంటర్ సమీపంలో గల ఎస్ ఎన్ జి ఫీలింగ్ స్టేషన్ను బుధవారం ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మీ యొక్క వ్యాపారం అంచెలంచలుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వైరిచర్ల ప్రదీప్ కుమార్ దేవ్, ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, తెదేపా మండల కన్వీనర్ పాడి సుధా, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీశంకర్, మండ సర్పంచ్ హైమావతి, పెట్రోల్ బంక్ నిర్వాహకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



**పార్వతీపురం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. పార్వతీపురం నియోజవర్గంలో ఉన్న ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వాళ్లు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పురస్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే పింఛన్లు, ఇల్లు, రోడ్లు, భూసమస్యలు, తదితర పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 13న గురుకులాల ప్రవేశ పరీక్ష : సంధ్యారాణి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదవ తరగతి మరియు ఇంటర్ ప్రవేశాలకుసంబంధించి ఈనెల 13వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతోందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సంధ్యారాణి తెలిపారు. 5 వతరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఉంటుందని వెల్లడిం చారు. అదేవిధంగా ఇంటర్ లో చేరే వారికి మధ్యాహ్నం రెండు నుంచి నాలుగున్నర గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు. ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ లు హెచ్ టి టి పి ://ఏపీ బి ఆర్ ఏ జి సి ఇ టి. ఏ పి సిఎఫ్ ఎస్ ఎస్ .ఇన్ వెబ్ సైట్ లో అందు బాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ సంధ్యారాణి వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు గంట ముం దుగా కేంద్రంకు చేరుకోవాలన్నారు.

## రూ.లక్ష విలువైన కంప్యూటర్ సామాగ్రి యూబీఐ వితరణ



**పార్వతీపురం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ :** కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద లక్ష రూపాయలు విలువైన కలర్ మరియు బ్లాక్ అండ్ వైట్ ప్రింటర్లు, స్కానర్లను విరాళంగా యూబీఐ అందించినట్లు ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. బుధవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం అధికారుల నుంచి ఆయన కంప్యూటర్ సామాగ్రిని, ప్రింటర్లను స్వీకరించారు. వీటిని పార్వతీపురం ఐటిడిఏ పరిధిలోని వసతి గృహాలకు వినియోగిస్తామని పీఓ తెలిపారు. సిఎస్ఆర్ కింద సామాగ్రిని యూబీఐ శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం అధికారులు, బెలగాం యూనియన్ బ్యాంక్ మేనేజర్ అందజేయడం పట్ల ప్రాజెక్ట్ అధికారి హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**సీతానగరం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** మండలంలోని గాజుల వలస గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా జరుగుతున్న ఫారం ఫండ్స్ . గోకోల నిర్మాణ పనులను ఎంపీడీవో పి త్రివిక్రమా రావు బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం ఫండ్ పనులు వేగవంతం చేయాలన్నారు గోకుల నిర్మాణ పనులు పూర్తి చేస్తే వారికి బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం ఉపాధి పనుల్లో వద్ద కూలీల మాస్టర్ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుడు ఉపాధి కూలీలు పాల్గొన్నారు .

## ఉపాధి హామీ షీల్డ్ అసిస్టెంట్లకు కనీసం వేతనం అమలు చేయాలి

### ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



**గరుగుబిల్లి, ఏప్రిల్ 9,మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహా యకులకు కనీస వేతనం 26 వేల రూపాయలు వేతనం అమలు చేయాలని కోరుతూ బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాద్ లకు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘ నాయకులు నల్ల సూర్యనారాయణ,నగిరెడ్డి ఆది నారాయణ, తదితరులు వినతి పత్రమును అందజేశారు. గడిచిన 19 సంవత్సరాల నుంచి ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తూ జీవనం సాగించడం జరుగుతుందన్నారు. అయితే అప్పటినుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉండేందుకు క్షేత్ర సహాయకులు తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం మార్కెట్లో నిత్యవసర ధరలు పెరిగిన నేపథ్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించడంతో పాటు 19 సంవత్సరాలు సర్వీసు పూర్తయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ఎన్ ఎం ఎం ఎస్ యాప్ లో ఉపాధి హామీ పథకం వేతనదారుల హాజరు విధానములో ఎదురవుతున్న సాంకేతిక సర్వర సమస్యల వల్ల వేతనదారుల హాజరు మరియు ఫోటోలు అప్ లోడు కానందున ఆరోజు వేతనం వేతనదారులకు అందడం లేదన్నారు. దీంతో క్షేత్ర సహాయకులు రోజువారి టార్గెట్లను అధిగమించ లేకపోతున్నారని తెలియజేశారు. ఈసమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘ నాయకులు నల్ల సూర్య నారాయణ, ఆదినారాయణలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో క్షేత్ర సహాయకులు అధికారి రాంప్రసాద్, యేగిరెడ్డి పోలినాయుడు, మర్రాపు శంకర్రావు, సివ్వాల సత్యనారాయ ణ, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** గర్భిణీలు, బాలింతలు,పోషక పదార్థాలు ఉండే ఆహారమును తీసుకోవాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి అన్నారు. జాతీయ పౌష్టికా హార పక్షోత్సవాల సందర్భంగా మండ ల కేంద్రముతో పాటు,నాగూరు, రావివలస, గ్రామాల్లో అంగన్వాడీ వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పిఓ సుగుణకుమారి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు ప్రతి రోజూ తీసుకునే ఆహారంలో పోషక విలువలతో కూడిన ఆకు కూరలు, కూరగాయలు వంటి పదార్థాలు ఉండాలని పేర్కొన్నారు. గ్రామాలలో అందుబాటులో ఉండే సహజసిద్ధమైన ఆకుకూరలు ఆహారంగా తీసుకోవడం ద్వారా చాలావరకు రక్తహీనతను నివారించ వచ్చని చెప్పారు. గరుగుబిల్లి, రావి వలస ఐసిడిఎస్ సెక్టార్ల సూపర్వై జర్లు రౌతు లక్ష్మి, అరుణకుమారిలు మాట్లాడుతూ పోషకాహార పక్షోత్స వాల కార్యక్రమంలో పౌష్టికాహారంపై గర్భిణీలు బాలింతలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితోపాటు, అంగన్వాడీ వర్కర్లు అచ్చియ్యమ్మ, పల్ల కృష్ణవేణి ,మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సంస్థకు తెర్లాం రెవెన్యూ అధికారులు భారీ విరాళం



**తెర్లాం ఏప్రిల్ 9(మేజర్ న్యూస్):** రెడ్ క్రాస్ మెంబర్షిప్ కోసం తె ర్లాం రెవెన్యూ గ్రామ సచివాలయం అధికారులు సిబ్బంది భారీ విరాళం ప్రకటించారు. ఒక్కొక్కరు జీవితకాలం మెంబర్షిప్ కోసం తెర్లాం తహశీల్దార్ జి. హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో వీఆర్వో లు సిబ్బంది వెరసి ఒక్కరూ 1000 రూపాయలు వంతున సేకరించి మొత్తం 267 మంది చేత 2, 67,000రూపాయలు విరాళం డి. డి. రూపంలో ఆ మొత్తాన్ని ఆ సంస్థ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు తహశీల్దార్ జి. హేమంత్ కుమార్ చేతుల మీదుగా చెక్కు ను అందించారు. కార్య క్రమంలో ఆయనతో పాటు అర్. ఐ.ఎం. కృష్ణ మూర్తి నాయుడు వీఆర్వో లు శ్రీనివాస రావు సచివాలయం సర్వేయియర్లు బి.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత లివర్ ఫైబ్రో స్కాన్ పరీక్షలు



**బొబ్బిలి, ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** లివర్ సంబంధిత వ్యాధులు లను గురించి నిర్ధారించే లివర్ ఫైబ్రో స్కాన్ ఉచిత పరీక్షలు నేడు గురువారం రోటరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ జ్ సి రాజు, క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసరావు లు తెలియ చేశారు. పాత్రికేయులతో మాట్లాడుతూ శాసన సభ్యులు బేబీ నాయన, డి ఎస్ పి భవ్య రెడ్డి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్థానిక ఎన్ఆర్ఐ హాస్పిటల్ లో పరీక్షలు ప్రముఖ వైద్యులు డాక్టర్ అభినయ్ పర్య వేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. 5వేల రూపాయలు విలువచేసే ఈ ఉచిత లివర్ పరీక్షను బొబ్బిలి, పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఊబకాయం, టైప్ 2 మధుమేహం ఉన్నవారు, అధిక కొలెస్ట్రాల్ (కొవ్వు)అధిక ట్రైగ్లేజరిడ్స ,మెటబోలిక్ సింద్రోమ్, థైరాయిడ్ సమస్య ఉన్నవారు ,ధూమ పానం చేసేవారు ఈ లివర్ పరీక్షలను తప్పని సరిగా చేయించుకోవాలని తెలియచేసారు. లివర్ సమస్యలు ఉన్నవారికి డాక్టర్ అభినయ్ సూచనలు, వైద్య చికిత్సను అందిస్తారని తెలియ చేశారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



**రామభద్రపురం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** రామభద్రపురం, మేజర్ న్యూస్ పౌష్టికాహారంపై ప్రతీ మహిళా అవగాహన పెంచుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ కృష్ణకుమారి సూచించారు. ఈ నెల 8 నుంచి 22వ తేదీవరకు జరగనున్న పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం జన్నివలస అంగన్వాడీ సెంటర్లో తల్లుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు మెరుగైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునని సూచించారు. తల్లులకు వెయ్యి రోజులు తల్లులకు సంరక్షణ గురించి వివరించారు. అలాగే బ్రస్ట్ ఫీడింగ్, కాంప్లిమెంటరీ ఫీడింగ్పై వివరించారు. చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు. అలాగే రొంపల్లి గ్రామంలో కూడా ఈ పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవధాన్యాలతో భూమి సారవంతం




**బాడంగి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** నవధాన్యాలు వేయడం వలన భూమి సారవంతం అవుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు, ఎల్ వన్ రమణ, ఎల్ టు వై సత్యనారాయణ అన్నారు బుధవారం కోడూరు గ్రామంలో వారి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఎంపీటీసీ ప్రతినిధి రమేష్ , గ్రామ వైస్ సర్పంచ్ రెడ్డి కృష్ణ , తెంటు నారాయణ , కొల్లు సత్య రావు , చిన్న రావు సమక్షంలో గ్రామసభ ను నిర్వహించారు అదేవిధంగా గజరాయనవలస గ్రామంలో కూడా గ్రామ సర్పంచ్ సత్యం గ్రామ పెద్దల సమక్షంలోగ్రామ సభను నిర్వహించారు ఈ రెండు సభల్లో పీఎండీఎస్ గురించి రైతులకు అవగాహన కల్పించారు, వాటి ఉపయోగల గురించి రైతులకు తెలియపరిచారు, నవధాన్యంలు వేయడం వలన, వానపాముల అభివృద్ధి చెందుతుంది, భూమిలో కార్బన్ శాతం పెరుగుతుంది , ప్రధాన పంటకు కావలసిన పోషకాలు అందుతాయి, ప్రధాన పంటలు లో కలుపు తగ్గుతుంది, ప్రధాన పంటలు దిగుబడి పెరుగుతాయి, నవధాన్యాలు వేయడం వలన ప్రధాన పంట సాగు ఖర్చు తగ్గుతుంది, అందుచేత ప్రతి ఒక్కరూ రైతులు నవధాన్యాలు వేయవలెను అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, రైతులు వ్యవసాయ సహాయకులు ఐ సి ఆర్ పి రామలక్ష్మి , సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో రామకృష్ణ సమీక్ష సమావేశం



**బాడంగి,ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని 25 పంచాయతీలు గ్రామ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు హౌస్ హోల్డ్ జియో టాగింగ్ పూర్తిగా కంప్లీట్ చేయమనీ, మిస్సింగ్ సిటిజెన్ డేటా ఏదైతే ఉందో అది పూర్తి చేయమని, చిల్డ్రన్ విథౌట్ ఆధార్ పూర్తి చేయాలని,100% హౌస్ టాక్స్ కలెక్షన్ చేసి బ్యాంక్ కి జమచేయాలని, గ్రామీణ ప్రాంతంలో తాగునీటికి ఎక్కడ ఇబ్బంది లేకుండా నిర్వహణ చేయాలని , ప్రతీ గ్రామ పంచాయతీ లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని క్లాప్ మిత్రా సాలరీ ఎక్కడ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని ఆదేశించారు.

## అలజంగి గ్రామంలో నూతన సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, ఏప్రిల్ 09: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం అలజంగి గ్రామంలో బుధవారం సాయంత్రం నూతన సచివాలయాన్ని ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన) ప్రారంభించారు. అనంతరం నూతన గోశాలను కూడా గ్రామ పె ద్దలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం ద్వారా ప్రజలకు పలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ అల్లాడ భాస్కరరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ బాబు పాలూరు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, అలజంగి సర్పంచ్ శ్రీమతి రేజేటి భద్రమ్మ, శ్రీ రేజేటి బుజ్జి , టీడీపీ నాయకులు శ్రీ బడి వెంకట్రావు (జానీ) , టీడీపీ నాయకులు శ్రీ కర్రి అప్పలనాయుడు, బాడంగి మండలం మాజీ ఎంపీపీ శ్రీ బొంతు త్రినాథ, గున్నతోటవలస ప్రెసిడెంట్ శ్రీ సింగనపల్లి ఈశ్వరరావు, గొర్లి సీతారాంపురం ప్రెసిడెంట్ శ్రీ గొర్లి ఈశ్వరప్రసాద్, కారాడ టీడీపీ నాయకులు శ్రీ తెర్లి శేఖర్, పిరిడి టీడీపీ నాయకులు శ్రీ జాగాన రంగారావు, శ్రీ గుంట తాతబాబు, శ్రీ చింతాడ ప్రదీప్, ఎంపీడీవో పి. రవికుమార్, ప్రభుత్వ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి



**చీపురుపల్లి ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** నకిలీ సర్టిఫికెట్లతో స్థానిక ఆర్ ఈసీఎస్లో ఎనర్జీ సహాయ కులుగా ఉద్యోగాలు పొందిన వారిపై ప్రభుత్వం క్రిమినల్ చర్య లు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం డిమాండ్ చేశారు. కస్టపడి చది విన వారికి ఉద్యోగాలు కల్పిం చాల్సి ఉండగా అడ్డగోలుగా నకిలీ ఐటిఐ ధ్రువపత్రాలు ద్వారా గత ప్రభుత్వ హయంలో రెస్కో లో ఎనర్జీ సహాయకులుగా ఉద్యోగాలు పొందిన వారిలో చాలామంది అభ్యర్థులు చదవకుండా చదివినట్టు నకిలీ సర్టిఫికెట్లను అందజేసి ఉద్యోగాలు పొందినట్టు సాక్షాత్తు విజిలెన్స్ అధికారులు ధృవీకరించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ వారిని కొనసాగించడంపై ఒక ప్రక టనలో నీలకంఠం మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నకిలీ సర్టిఫికెట్లను అందజేసిన వారిపై క్రిమిల్ చర్యలు తీసుకోవడంతో పాటు వారు ఇంతవరకు పొందిన జీతాలను రికవరీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఇటీవల బెంగాల్ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో చేసిన అవినీతిపై సుప్రీం కోర్టు 25 వేలమంది ప్రభుత్వ ఉద్యోగులను తొగించాలని, వారు తీసుకున్న జీతాలను రికవరీ చెయ్యాలని ఇచ్చిన తీర్పుని గుర్తు చేశారు.

## కుటుంబం కన్నా ప్రజాసంక్షేమానికే పవన్ ప్రాధాన్యత



**నెల్లిమర్ల, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తన కుటుంబ సంక్షేమం కన్నా ప్రజా సంక్షేమానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు జానా ప్రసాద్ అన్నారు. నెల్లిమర్లలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన కుమారుడు ప్రమాదానికి గురయ్యాడని తెలిసినా కూడా పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంత పర్యటన వాయిదా వెయ్యలేదన్నారు. ఓ వైపు కుమారుడి పరిస్థితికి బాధపడుతూనే మరోవైపు గిరిజన గ్రామాల్లో స్వయంగా పర్యటించారని చెప్పారు. ఈ సంఘటన ఆయనకు ప్రజలపై ఉన్న మమకారాన్ని చాటిచెబుతోందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ వంటి లీడర్, ప్రజాప్రతినిధిగా దొరకడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని ప్రసాద్ కొనియాడారు.

## తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** వేసవి కాలం నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ సరఫరాకు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు) కోరారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన జెడ్పీ సమావేశంలో ఆయన తాగునీరు, విద్యుత్ సమస్యలపై మాట్లాడారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అలాగే విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రెండు విషయాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సురేష్ బాబు కోరారు.

## మెరకముడిదాం పీహెచ్‌సీలో పిఎంయస్ఎంఎ ప్రోగ్రాం.!



**మెరకముడిదాం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** డాక్టర్ కె.అజిత్ బాబు ఆధ్వర్యం లో మెరకముడిదాం పి హెచ్ సి లో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రామ్ ను బుధవారం నిర్వహించారు. ఈ కార్య క్రమం లో 34 మంది రెండు మరియు మూడు ట్రైమిస్టర్ గర్భిణీ స్త్రీలకు లాబ్ టెస్ట్స్ , తనిఖీలు , ఆరోగ్య విద్య, వడదెబ్బ కు గురి కాకుండా సలహాలు, సూచనలు తో పాటు అవసరమగు మందులు ఇవ్వడమైనది . బాడాం సాయి సేవా సమితి వారు, ఈ కార్యక్రమం లో హాజరైన గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనం ఉచితంగా ఏర్పాటు చేసారు . ఈ కార్రమానికి డాక్టర్ కె. అజిత్ బాబు, ఆషాలు మరియు ఏ ఎన్ ఎమ్స్ , సూపర్ వైజర్ సిబ్బంది హాజరైనారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



**నెల్లిమర్ల, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** ల్లరాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనే అండర్-19 విభాగం జిల్లా జట్టును నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో బుధవారం ఎంపిక చేశారు. పురుషుల విభాగంలో నాగ వెంకట్( 48-50), రోహిత్(50-55), ఎర్రి నాయుడు(55-60), ప్రవీణ్(60-65), కిరణ్(70-75), సూర్య తేజ(80-85), బాల కుమార్(85-90), లోకేష్(90ం) ఎంపికయ్యారు. వీరు త్వరలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ ఎంపిక పోటీలను జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మద్దిల అప్పలనాయుడు, జనరల్ సెక్రెటరీ లక్ష్మణరావు, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కాళ్ల మహేష్ తదితరులు నిర్వహించారు.

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్ అక్కడికక్కడే మహిళ మృతి.. మరో నలుగురికి తీవ్ర గాయాలు



**రామభద్రపురం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గొల్లలపేట గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతిచెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. గొల్లలపేట నుంచి కొట్టక్కి వెళుతున్న ఆటోను ఇసుక కోసం గొల్లలపేట వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో గొల్లలపేట గ్రామానికి చెందిన బాలి ఆదిలక్ష్మీ (37) అక్కడికక్కడే మృతిచెందగా ఆటోలో ఉన్న బాలి పద్మావతి, బాలి రవణమ్మ, లెంక సత్యవతి, బాలి వాసవిలకు తీవ్ర గాయాలు తగలడంతో వీరిని బొబ్బిలి ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. అయితే మృతిచెందిన బాలి ఆదిలక్ష్మీకి లలిత, హేమ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త రామకృష్ణ వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

## సూరిబాబుకు నివాళులు అర్పించిన జనసేన నాయకులు విక్రమ్



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** విజయనగరం మాజీ మున్సిపల్ చైర్మెన్, ప్రముఖ వ్యాపార వేత్త, సామాజిక సేవా తత్పరులు స్వర్గీయ అవనాపు సూరిబాబు 13వ వర్ధంతి పురష్కరించుని వారి కుమారుడు, జనసేన నాయకులు అవనాపు విక్రమ్ నివాళ్లు అర్పించారు. బుధవారం విజయనగరంలోని బాలాజి నగర్ లోని జనసేన కార్యాలయంలో స్వర్గీయ అవనాపు సూరిబాబు చిత్రపటానికి విక్రమ్ మరియు కుటుంబ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ సామాన్యుడిగా జీవితాన్ని ప్రారంభించి, వ్యాపార వేత్తగా, రాజకీయ నేతగా ఎదిగిన స్వర్గీయ అవనాపు సూరిబాబు తన చుట్టూ ఉన్న అనేక మందికి అండగా నిలిచారని, గుప్త దాతగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అటువంటి మహానీయుని కుమారుడుగా జన్మించడం తన అదృష్టమని అన్నారు. అందరూ బాగుండాలని, అందులో మనం ఉండాలన్న గొప్ప ఆశయం కలిగిన వ్యక్తికి వారసుడిగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు తన వంతు కృషి చేస్తున్నానని విక్రమ్ అన్నారు. తమకు సమాజంలో ఓ గుర్తింపుతో పాటు, తమను ప్రేమించే అభిమానులను కూడా ఆయన ప్రసాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కాళ్ళ గౌరీశంకర్, పట్టణ %ద% మండల జనసేన నాయకులు, వీర మహిళలు, అవనాపు సూరిబాబు అభిమానులు, అవనాపు విక్రమ్ యువసేన సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని సూరన్న అమర్ రహే.. సూరన్న అమర్ రహే అంటూ నినాదాలు చేసి, అవనాపు సూరిబాబుకి నివాళ్లు అర్పించారు.

## ఆక్రమ నిర్మాణాలపై హెచ్చరిక బోర్డు ఏర్పాటు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 9 (మేజర్ న్యూస్):** ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టము అమల్లో ఉన్న నేపథ్యంలో ఎటువంటి పంచాయతీ, రెవెన్యూ అనుమతులు లేకుండా ఆక్రమ కట్టడాలపై ప్రభుత్వము హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల తాసిల్దార్ ఎన్. శేఖరం తెలిపారు.ఎల్విన్ పేట గ్రామపంచాయతీలోని గుణుపూర్ సెంటర్ దగ్గర సర్వే నంబర్ 60, గ్రామకంఠంలోని 58, 61 నంబర్లు గల ప్రభుత్వ భూములపై ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడితే పీసా చట్టం,1/70 చట్టము ప్రకారము శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. సదరు సర్వే నంబర్ల ప్రకారము ఎల్విన్ పేట గ్రామ నివాసి నేతేటి ఈశ్వరరావు( చంటి) తండ్రి లేటు సూర్యనారాయణ అనే అసామి అక్రమ నిర్మాణాలు చేపట్టడం వలన గిరిజన సంఘాలు, గిరిజనులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు తమ శాఖ ఉన్నత అధికారుల సూచనల మేరకు ఆక్రమణకు గురైన భూములను పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. ఈ హెచ్చరికలు బోర్డులు అధికారుల అనుమతులు లేకుండా తీసివేసినా చట్టరీత్యా నేరమన్నారు. ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు గ్రామ విఆర్వో సుమతి, పంచాయితీ రాజ్ ఉద్యోగులు మరియు పోలీస్ శాఖ తదితరులు సమక్షంలో హెచ్చరిక బోర్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 9 (మేజర్ న్యూస్)** గుమ్మలక్ష్మీపురం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నీటి సమస్య పరిష్కరించాలని గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట సర్పంచులు బి.గౌరీ శంకర్రావు, ఆర్. చైతన్య స్రవంతి కోరారు. తల్లిదండ్రులు, పాఠశాల విద్యా కమిటీ విజ్ఞప్తి మేరకు బుధవారం సాయంత్రం ఏకలవ్య పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ వీర్ సింగ్ తో మాట్లాడారు. పాఠశాలలో నీటి సమస్య ఉందని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. గుమ్మలక్ష్మీపురం, పురుటిపెంట, అనసభద్ర విద్యార్థినీ విద్యార్థులు 620 మంది ఉన్నారని, ఇంతమంది విద్యార్థులకు నీరు చాలడం లేదని ప్రిన్సిపాల్ తెలిపారు. వేసవిలో విద్యార్థులకు నీటి సమస్య లేకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని సర్పంచులు కోరారు.

## పీవీజీ, గురజాడ స్ఫూర్తి ప్రదాతలు



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** డాక్టర్ పి వి జి రాజు, గురజాడ అప్పారావులు స్ఫూర్తి ప్రదాతలు అని విజయనగరం ఫోర్ట్ క్యాంపస్‌లో గల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి ఎస్ ఎన్ రాజు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణల ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలను ఆయన పరిశీలించారు. ఈ నెల 18వ తేదీన ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమితి ఆధ్వర్యంలో డాక్టర్ పి వి జి రాజు, గురజాడ అప్పారావుల జీవిత విశేషాలపై తమ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు కాగుపాటి నారాయణమూర్తి, సలహాదారు సుభద్రా దేవి, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ కె ఎస్ ఎన్ మూర్తి, కె హరికృష్ణ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు



**విజయనగరం కార్పోరే షన్, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, హద్దులను ఏర్పా టు చేసుకోవడం నేరమని అటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఈరోజు డబుల్ టిన్ కాలనీలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి దానికి ఏర్పాటుచేసిన హద్దులను, స్తంభాలను కమిషనర్ ఆదేశాల మేరకు ప్రణాళిక సిబ్బంది తొలగించి వేశారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఆక్రమాలకు గురైన ప్రాంతాన్ని కమిషనర్ పల్లి నల్లనయ్య గమనించారు. తక్షణమే ఆక్రమిత స్థలాన్ని కి ఏర్పాటుచేసిన స్తంభాలు ఇనుప తీగలను తొలగించి వేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతటి వారైనా ప్రభుత్వ భూములను ఆక్రమించి హద్దులను ఏర్పాటు చేయడం క్షమించరానిదని అన్నారు. ఇటువంటి చర్యలకు ఉపక్రమించినట్లయితే అట్టి నిర్మాణాలను, ఏర్పాట్లను తొలగించి వేస్తామని స్పష్టం చేశారు.



# ప్రజా దర్బార్ కు వినతులు వెల్లువ !

కే కోటపాడు, ఏప్రిల్, 9 (మేజర్ న్యూస్)

మండలంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో వినతలు వెల్లువెత్తుతున్నాయికింతాడ పంచాయతీ లో తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి, పంచాయతీ లోని అనేక మంది భూములు కబ్జా చేసి, బ్యాంకు నుంచి రుణాలు పొందిన దానిపై ప్రజాదర్బార్ లో కింతాడ పంచాయతీ నుంచి సుమారు 200 మంది ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి వినతులు అందించారు. ఆయన సానుకూలంగా స్పందించారు. రెండు రోజుల్లో పంచాయతీలో సర్వే జరిపించి, మీ అందరికీ ఒక నెలలోనే న్యాయం జరుగుతుందని, కింతాడ పంచాయతీ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే మండలం నుంచి పలు గ్రామాల నుంచి ఆయా గ్రామాల ప్రజలు అక్రమాలపై ఫిర్యాదులు చేశారు. ఇటువంటి కార్యక్రమాలు ఎవరైనా పాల్పడితే క్షమించేది లేదని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి హెచ్చరించారు.ఖ

# ప్రయాణికులకు సంతృప్తికరమైన సేవలు అందించాలి.

**ఆర్టీసీ చైర్మన్ నారాయణ ను కోరిన పలాస ఎమ్మెల్యే శిరీష.**



పలాస,ఏప్రిల్ 09,మేజర్ న్యూస్.

ఆర్టీసీ బస్సులు లో ప్రయాణించే ప్రయాణీకులకు సంతృప్తికరమైన సేవలు అందించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.ఈ మేరకు పలాస నియోజకవర్గ ఆర్టీసీ సమస్యలపై ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ను బుధవారం మర్యాద పూర్వకంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కలిసారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యల పరిష్కారానికి చైర్మన్ నారాయణకు విజ్ఞప్తి చేసారు.దూరప్రాంతాలకు పలాస కేంద్రంగా సర్వీసులు పెంచాలని,నియోజకవర్గంలో మారుమూల గ్రామాలకు ఆర్టీసీ సౌకర్యాలను కల్పించాలని కోరారు.అలాగే పరీక్షా కాలం అయినందున విద్యార్థులకు అంతరాయం లేని సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.ఎమ్మెల్యే శిరీష తో పాటు ఆమె భర్త,తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త,ప్రముఖ పారిశ్రామికవేత్త వై.వెంకన్న చౌదరి ఉన్నారు.



## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న లతశ్రీని కలిసిన హోంమంత్రి అనిత

శ్రీకాకుళం, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్:

నగరంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న లతశ్రీని హోం మంత్రి అనిత పరామర్శించారు. 8 ఏళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న లతశ్రీ కి హోంమంత్రి అనిత అంటే అపారమైన అభిమానం. అయితే లతశ్రీ కి చనిపోయే ముందు హోం మంత్రిని కలవాలన్న తన కోరికను కొంతమంది మంత్రి అనిత దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై స్పందించిన హోంమంత్రి అనిత ఇటీవల క్యాన్సర్ బాధితురాలు లతశ్రీ తో వీడియో కాల్ లో మాట్లాడారు. త్వరలో ఇంటికి వచ్చి కలుస్తానని మాటిచ్చారు.ఈ నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన హోంమంత్రి అనిత స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి లతశ్రీ ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని లతశ్రీకి సూచించారు. కొద్దిసేపు అక్కడే గడిపిన హోం మంత్రి అనిత, ఎమ్మెల్యే శంకర్ లతశ్రీ ఆరోగ్యం మెరుగుపడతానికి ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు..

## సాగర తీర రక్షణకు సాగర్ కవచ్

పోలాకి, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్:- సాగర్ కవచ్ డ్రిల్ లో భాగంగా ఎస్ఐ జి.రంజిత్, పోలీస్ స్టేషన్లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. సాగర్ కవచ్ డ్రిల్ లో భాగంగా పోలాకి కి సంబంధించి సుమారు 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు అని అన్నారు. తీరం వెంబడి 5 బీటులు, 3 వెహికల్ చెకింగ్ పాయింట్లు, ఒక క్విక్ రియాక్షన్ టీమ్, ఒక పెట్రోలింగ్ పార్టీ , రెండు ల్యాండింగ్ పాయింట్లు, ముఖ్య ప్రదేశాల్లో బందోబస్త్ పెట్టడం జరిగింది అని అన్నారు.

# పోలీసులపై నోటిదురుసుకు క్షమాపణ చెప్పాలి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు డిమాండ్**



భీమునిపట్నం, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్: పోలీసులు తన ప్రాణాలను సైతం లెక్కచేయక, కుటుంబానికి కూడా కావలసినంత సమయం కేటాయించక, ప్రజల కోసం, పాలకుల రక్షణ కోసం అహర్నిశలు రాత్రింబవళ్ళు కంటికి పాపలా కాపలాకాసే రక్షక కవచాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. బుధవారం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. ప్రజల సాక్షిగా, పోలీసుల సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి, వైసిపీ అధ్యక్షుడు జగన్ రెడ్డి మాట్లాడిన తీరు రాష్ట్రంలో ఉండే ప్రతీ ఒక్కరిని ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. పోలీసుల గుడ్డలు ఊడదీసి కొడతామని, అధికారంలోకి వస్తే మొత్తం పోలీసులను తొలగిస్తామని హెచ్చరించడం ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఈరోజు రాష్ట్రంలో పోలీసులు లేకపోతే ఏ రాజకీయ నాయకుడైనా ఒక్క అడుగు ముందుకు వెయకగలడా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణ కోసం కష్టాలను, నష్టాలను భరిస్తూ, కుటుంబాన్ని సైతం లెక్కచేయక పని చేస్తున్నారని అన్నారు. అలాంటి రక్షక భటులపై నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనకు వెళ్లిన మీకు సాక్ష్యాత్ 1100 మంది పోలీసులతో రక్షణ కల్పించామని జిల్లా ఎస్పీ చెప్పిన మాట మరిచారని అన్నారు. పోలీసుల గుడ్డలు ఊడదీస్తామని, వారిని తొలగిస్తామని చెప్పిన మీకు అక్కడ పోలీసులు లేకపోతే ఒక్క అడుగు ముందుకు వేయగలరా? అని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని, పోలీసులు వారి స్థాయికి మించి విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. వారిమీద ప్రభుత్వం మీద నిందలు వేయొద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో ఐదేళ్ల వైకాపా నీచ పాలనలో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని అన్నారు. వాటిని గాడిలో పెట్టి ప్రజలకు సుపరిపాలన అందించే పనిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని అన్నారు. ప్రజలకు పోలీసుల మీద ఉండే నమ్మకానికి, గౌరవానికి ఎటువంటి భంగం కలిగించే వ్యాఖ్యలు చేయొద్దని, ఎందుకు ఎన్నికల్లో ప్రజలు ఇంత తీవ్రమైన గుణపాఠం చెప్పారో స్టడీ చేసుకోవాలని గంటా నూకరాజు సలహా ఇచ్చారు.

# అర్హులందరికీ రుణాలు మంజూరు చేస్తాం : ఎమ్మెల్యే వెలగపూడి



ఆరిలోవ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్

రాష్ట్ర నారా చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాలకు చేయూతనివ్వాలని బీసీ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాల మంజూరు చచేయాలని ఆలోచనతో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు వార్డ్ లు 9, 10, 11, 12, 13 లకు ఈరోజు 13వ వార్డులో బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ బ్యాంకు అధికారులతో ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు రామకృష్ణబాబు, జీవీఎంసీ జోనల్ కమిషనర్, కనక మహాలక్ష్మి, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు , వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత, 13వ అధ్యక్షులు ధర్మారావు, ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ , మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి , క్లస్టర్ తురకపూడి బాలస్వామి , తొమ్మిదవ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్, పదో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, 11వ వార్డు అధ్యక్ష ఇంచార్జీలు ముగడ రాజారావు, రాగతి అచ్చుతరావు, 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, పార్లమెంటరీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# రవికి రూ.32వేలు ఆర్థిక సహాయం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్: సంతబొమ్మాళి మండలం కాపు గోదాయవలస గ్రామానికి చెందిన చెల్లూరి రవి అనారోగ్యంతో శ్రీకాకుళం కిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందు తుండడంతో వైద్య ఖర్చులు నిమిత్తం కోటబొమ్మాళి మండలం చలమయ్యపేట గ్రామ సంఘం సభ్యులు బుధవారం రూ. 32.100లు నగదును అసుపత్రికి వెళ్ళి రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సంఘ సభ్యులు అంగ గున్నయ్య, గేదేల వీరన్నస్వామి, చెల్లూరి బాలరాజు, జి. విజయకుమార్‌లు రవి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆర్థిక సహాయం అందించిన చలమయ్యలపేట గ్రామ సంఘానికి కాపు గోదాయవలస గ్రామానికి చెందిన యువత అభినందనలు తెలిపారు.

# పవన్ కుమారుడు కోసం వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు



మెలియాపుట్టి. ఏప్రిల్ 9. మేజర్ న్యూస్....

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనయుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని మెలియాపుట్టి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మండల జనసేన నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు మాట్లాడుతూ సింగపూర్ లో అగ్ని ప్రమాదానికి గురైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనయుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని పవన్ కుటుంబం ఈ కష్టం నుండి త్వరగా బయటపడాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల ప్రశాంత్, ఎం .శ్రీను ,పి మణికంఠ, కే .బాబూరావు, ఆర్. కేశవరావు, మణికంఠ ,ఎం రాకేష్ జన సైనికులు పాల్గొన్నారు.ఖ

# ముగ్గుల పోటీలలో పాతిక లక్షలు ప్రైజ్ మనీ..



నరసన్నపేట ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ : ఆంధ్ర అమెరికన్ అసోసియేషన్ (ఎ ఎ ఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచం ఆన్లైన్(నేషనల్ కన్వెన్షన్) ముగ్గుల పోటీలో పాల్గొన్న పలాస పట్టణానికి చెందిన మల్లా కాశీ విశ్వేశ్వరరావు(పలాస కళింగ కోమటి సంఘం అధ్యక్షులు మల్లా కృష్ణారావు తమ్ముడు) భార్య సునీత మొదటి బహుమతి ని గెలుపొందారు (సుమారు ?. 25 లక్షలు ప్రైజ్ మనీ లభించినట్లు తెలియజేశారు ) ఈమె నరసన్నపేట ఆడపడుచు,పెద్దపేట వీధి వైశ్యరాజు జనార్ధన రాజు కుమార్తె కావడంతో నరసన్నపేట కళింగ వైశ్యుల సంఘం ఆధ్వర్యంలో సునీతకు శుభాకాంక్షలు తెలియజేశారు. నరసన్నపేట పట్టణానికి చెందిన ఆడపడుచుకు సమున్నత గౌరవం లభించిందని శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర హెూంమంత్రిగా అనిత విఫలం

**- ప్రతిపక్షంపై వేధింపులకు పావుగా పనిచేస్తున్న కొందరు పోలీసులు**
**- మొత్తం పోలీస్ వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నారు**
**: ఎమ్మెల్సీ, వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఆగ్రహం**



విశాఖపట్నం: రాష్ట్ర హెూంశాఖా మంత్రిగా అనిత విఫలమయ్యారని ఎమ్మెల్సీ, వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. విశాఖపట్నంలోని వైయస్ ఆర్సీపీ నగర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళలపై అఘాయిత్యాలు, ప్రతీకార హత్యలు, దాడులతో అట్టుడుకుతుంటే హెూంమంత్రి మాత్రం రాజకీయ విమర్శలతో కాలం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి, తెలుగుదేశం పార్టీ రాజకీయ సంస్థగా దిగజార్చారని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఎమన్నారంటే...రాష్ట్రంలో శాంతిభద్రతలను పర్యవేక్షించే శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న హెూంమంత్రి అనిత తన బాధ్యతలను పక్కనపెట్టి ఎంతసేపటికీ పదవిని ఎంజాయ్ చేయడానికి, మాజీ సీఎం వైయస్ జగన్ని విమర్శించడానికే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోజుకి 72 మంది మహిళల మీద అత్యాచారాలు, దాడులు జరుగుతుంటే అరికట్టలేకపోతున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ను విమర్శించడానికి మాత్రం ఎప్పుడూ ముందుంటారు. వైయస్ జగన్ కేవలం పులివెందుల ఎమ్మెల్యే అంటూ కించపరిచేలా అనిత మాట్లాడుతున్నారని, ఆయన ఒక మాజీ ముఖ్యమంత్రిగా, జనంలో అత్యంత ఆదరణ కలిగిన నాయకుడుగా కొనసాగుతున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక మండలస్థాయి సబ్ ఇన్స్పెక్టర్ మాజీ ముఖ్యమంత్రి గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందంటే, ఏ రకంగా పోలీస్ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం సాధనంగా మార్చారో అర్థం చేసుకోవాలి. వైయస్ జగన్ పర్యటనలో భద్రత వైఫల్యంవైయస్సార్సీపీ అధికారంలోకి ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీ నాయకులు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్కి పటిష్టమైన భద్రత కల్పించడం జరిగింది. కాబట్టే ఆనాడు వారి భద్రతపై ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో వైయస్ జగన్ పర్యటనల్లో అడుగడుగునా భద్రతా వైఫల్యం కనిపిస్తోంది. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడి చేస్తోంది. వైయస్ జగన్ పాపిరెడ్డిపల్లె పర్యటనకు వెళితే 1100 మందితో పోలీస్ బందోబస్తే ఏర్పాటు చేశామని, 200 మందిని హెలిప్యాడ్ దగ్గర మోహరించామని ప్రభుత్వం చెబుతోంది. నిన్నటి పర్యటనలో ఎక్కడా ఆయనకు పోలీస్ రక్షణ కనిపించలేదు. జగన్ ని కలవడానికి వచ్చే కార్యకర్తలను, అభిమానులను ఆపడానికి పోలీసులను మోహరించారే కానీ, ఆయనకు రక్షణ కల్పించడానికి మాత్రం పోలీసులను ఏర్పాటు చేయలేదు. హెలికాప్టర్ విండ్ షీల్డ్ పాడైపోయిన విషయం తెలిసీ ఆ హెలిక్యాప్టర్లో జగన్ వెళ్లకపోవడాన్ని హెూంమంత్రి ప్రశ్నించడం చూస్తుంటే కనీస సెక్యూరిటీ ప్రోటోకాల్స్ ఏరకంగా ఉంటాయో కూడా తెలియదా అనే అనుమానం కలుగుతోంది. టీడీపీ తొత్తులుగా మారిన పోలీసులకే హెచ్చరికరాష్ట్రంలో చట్టానికి బదులుగా టీడీపీకి తొత్తులుగా మారి, చంద్రబాబుకి వాచ్మెన్లుగా వ్యవహరిస్తున్న పోలీసులను ఉద్దేశించి వైయస్ జగన్ హెచ్చరికగా మాట్లాడారు. వారిని న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టి వారు తొడుక్కున్న యూనిఫారంను తీయించేస్తామని చెబితే దానిని వక్రీకరిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ గౌరవంను కాపాడేలా ఆనాడు సీఎంగా వైయస్ జగన్ పనిచేశారు. నేడు కూటమి ప్రభుత్వం మొత్తం పోలీస్ వ్యవస్థనే నీరుగార్చేలా చేస్తోంది. ఇటీవల కాలంలో స్థానిక సంస్థల ఉప ఎన్నికల సందర్భంగా పోలీసులు అధికార పార్టీ చేతుల్లో కీలుబొమ్మలుగా మారి, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించారు. రామగిరిలో కూడా స్థానిక ఎస్ఐ కూడా ఇదే తరహాలో ప్రవర్తించారు. చివరికి వైయస్ఆర్సీపీ బీసీ నాయకుడు దారుణ హత్యకు గురవ్వడానికి పోలీసుల ఉదాసీనతే కారణం. ఇటువంటి వారు పోలీస్ యూనిఫారంకే కళంకం. వారు ఎప్పటికైనా చట్టం ముందు దోషులుగా నిలబడాల్సిందే. శాంతిభద్రతలను సమీక్షించే సమయం హెూంమంత్రికి లేదువిశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లీకూతుళ్లు తీవ్రంగా గాయపడిన ఘటనలో తల్లి మరణించింది. యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే పరామర్శించే తీరిక హెూంమంత్రికి లేకపోయింది. కంచరపాలెంలో మానసిక వికలాంగురాలిపైనా అత్యాచారం జరిగినప్పుడు కూడా హెూంమంత్రి పరామర్శించలేదు. రాజమండ్రిలో దీపక్ అనే టీడీపీ కార్యకర్త వేధింపులతో నాగ అంజలి అనే ఫార్మాసిస్ట్ ఆత్మహత్య చేసుకుని చనిపోయిన ఘటన రాష్ట్రమంతా సంచలనం సృష్టించింది. 13 రోజులపాటు చావుబతుకుల మధ్య అంజలి పోరాడి చనిపోయింది. ఆ 13 రోజుల్లో ఏనాడూ అక్కడికొచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలబడి ధైర్యం చెప్పాలని ఈ మహిళా హెూంమంత్రికి అనిపించలేదు. రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతోంది. హెూంమంత్రి అనిత సొంత నియోజకవర్గం పాయకరావుపేట మీదుగానే విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతున్నా ఆమె పట్టించుకోదు. టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం వేధింపులను ఒక మహిళ సెల్ఫీ వీడియో ద్వారా ఏకరువు పెట్టింది. రాష్ట్రంలో తనకు న్యాయం జరగదని భావించి కర్నాటకలో ప్రెస్మీట్ పెట్టింది. కానీ ఆ ఎమ్మెల్యే మీద కనీసం కేసు కూడా పెట్టలేదు. జనసేన నేత కిరణ్ రాయల్ వేధింపుల గురించి లక్ష్మి అనే మహిళ వరుసగా ప్రెస్మీట్లు పెట్టి ఆడియో వీడియోలతో సహా ఆధారాలు చూపించినా చర్యలు తీసుకోలేదు. మా హయాంలో జగనన్న ఇచ్చిన ఇళ్ల పట్టా తీసుకున్న ఆనందాన్ని మీడియాతో పంచుకున్నందుకు ఒక మహిళలను దారుణంగా ట్రోల్ చేసి ఆత్మహత్య చేసుకునేలా టీడీపీ సోషల్ మీడియా ప్రేరేపించింది. తన బిడ్డలను తల్లి లేని అనాథలను చేసింది. గుంటూరు వెళ్లినప్పుడు మా నాయకులు వైయస్ జగన్ను చిన్న పాప కలిస్తే, ఆ వీడియోలను కూడా టీడీపీ సోషల్ మీడియా ట్రోల్ చేసింది. చిన్న పాప అని కనీసం విచక్షణ పాటించలేదు. టీడీపీదే క్రిమినల్ చరిత్రకూటమి అధికారంలోకి వచ్చింది మొదలు ఎక్కడా శాంతిభద్రతల పరిరక్షణ జరగడం లేదు. పోలీస్ వ్యవస్థను కక్షపూరిత రాజకీయాలకు మాత్రమే వాడుతున్నారు. వైయస్సార్సీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి వేధించడానికి పోలీస్ వ్యవస్థను వాడుకుంటున్నారు. చంద్రబాబుని ఉద్దేశించి దివంగత ఎన్టీఆర్ క్రిమినల్ అన్నారు. వెన్నుపోటు పొడిచి పార్టీ లాక్కున్నాడని స్వయంగా చెప్పారు. 85 శాతం మంది టీడీపీ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులున్నాయని ఏడీఆర్ సర్వే చెప్పిందిఅలాంటి పార్టీలో ఉండి వైయస్సార్సీపీ క్రిమినల్ పార్టీ అని హెూంమంత్రి చెప్పడం విడ్డూరం. ఐపీఎస్ అధికారులను పేర్లు పెట్టి తిట్టిన చరిత్ర టీడీపీ నాయకులది. పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. సంఘ విద్రోహ శక్తులని ప్రచారం చేశారు. పోలీసుల మీద దాడులు చేసి వారికి చూపు కోల్పోయేలా చేశారు. వాటికి సంబంధించి చంద్రబాబు, లోకేష్ల తీరును చూపే వీడియోలను కూడా మీడియా సమావేశం ద్వారా ప్రజలకు చూపిస్తున్నాం. కులం పేరుతో, మతం పేరుతో, పార్టీల ముద్ర వేసి ఐపీఎస్ అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు పోస్టింగులు ఇవ్వకుండా పది నెలల తర్వాత కూడా ఇప్పటికీ కక్షసాధిస్తున్నారు.ల

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు మంత్రికి విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా ప్రజలు నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు, చెరువుల్లో పూడికలతీత తదితర పనులు చేయించాలని మంత్రిని కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఉన్నాయని, ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి.




పలాస,ఏప్రిల్ 09,మేజర్ న్యూస్.

కేంద్రం బీజేపీ కూటమి ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోనారి మోహనరావు డిమాండ్ చేశారు.గ్యాస్ ధర పెంపుపై సీపీఎం ఆధ్వర్యంలో కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు గ్యాస్ సిలెండర్ ధరలను తగ్గించాలే తప్ప కేంద్ర బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలెండర్ పై 50 రూపాయలు పెంచడం దారుణమన్నారు.గతంలో 4 వందలు ఉండే సిలిండర్ ధర 880 రూపాయలు కు పెరిగిందని దీనివల్ల ఉజ్వల పథకం లబ్దిదారులు,సాధారణ వినియోగదారులపై పెద్ద భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం, అన్ని రకాల సరుకులు,వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతో పాటు,సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వచ్చిందని కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలిస్తూ,రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి 4 వందలు కోట్ల భారం మోపుతున్నదని అన్నారు.గ్లోబల్ మార్కెట్ లో చమురు ధరలు అమాంతం తగ్గుతుంటే దేశీయంగా మోడీ సర్కార్ ఎప్పటిలాగే తన ఖాజానాను నింపుకునే పనిలో ఉందని అన్నారు.పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజు సుంకాన్ని లీటర్ కు 2 రూపాయలు చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో తాజా పెంపుతో లీటర్ పెట్రోల్ పై 13 రూపాయలు లు,డీజిల్ పై 10 రూపాయలు అమలులోకి రానుందని అన్నారు. 2014 నుంచి 2016 మధ్య మోడీ సర్కార్ ఇందనాల పై 9 సార్లు సుంకాన్ని పెంచిందని దీనితో కేంద్రానికి 99 వేలు కోట్ల ఆదాయం సమాకుర్చుకొందని విమర్శించారు. ఎంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రజలు మద్దతు తో పోరాటాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పలాస కార్యదర్శి ఎన్ గణపతి,సిపిఎం సభ్యులు కె సుహాసిని,ఎన్ డిల్లేశ్వరి,తెప్పల అజయ్ కుమార్,కె బాలాజీ,మహాలక్ష్మి,బి శశిరేఖ,ఆటో కార్మికులు జె.ఎర్రయ్య,సిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్

నరసన్నపేట ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ : స్థానిక నరసన్నపేటరవీంద్ర భారతీ పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్ వేడుక నిర్వహించారు.ముఖ్య అతిథి గా విచ్చేసిన డాక్టర్ చల్లా కృషి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని,వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దే దిశగా కృషి చేయాలని,ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం ద్వారా వారిలోని ఆత్మవిశ్వాసం పెరిగి వారికి మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవరావు మాట్లాడుతూ చిన్నారులలో ని సృజనాత్మక శక్తి సామర్థ్యాలు వెలికి తీయడానికి తోడ్పడే విధంగా ఈ విద్యా విధానం అమలు చేయడం ద్వారా వారి భావి జీవితానికి మెరుగులు దిద్దడం జరుగుతుంది అని అన్నారు.కార్యక్రమములో నార్త్ ఆంధ్రా జోనల్ ఇంచార్జ వెంకటేష్,సీ జీ యం.వసంత,జీ యం.కె.రమ్య,చిన్నారులు,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.చిన్నారులు చేసిన పలు నృత్యాలు అందరినీ అలరించాయి.



# ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

### 296, 388 జిఓ పట్టాలు రిజిస్ట్రేషన్స్ చేయాలి
### పేదల ఇళ్లకు పట్టాలు మంజూరుచేయాలి
### సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్



ఆరిలోవ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్

ఆరిలోవ, మధురవాడ ప్రాంతాల్లో లక్షలాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకు 2015, 2017 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 296, 388 జిఓల ప్రకారం ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని, జిఓ 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం విశాఖ జిల్లాకార్యదర్శి ఎం.జగ్గునాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మద్దిల పాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విశాఖ రూరల్ తహాశీల్దార్ కార్యాలయం వద్ద కొత్త పట్టాలు, గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్‌కోసం వేలాదిమందితో ఆందోళన చేపట్టింది. ఈ ధర్నాకు ముందు డ్వెరీఫాం జంక్షన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన చేపట్టింది. ఈ ధర్నాలో జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వభూముల్లోనూ, పోరంబోకు స్థలాల్లోనూ, కొండవాలు, మురికివాడల ప్రాంతాల్లోనూ రేకులు షెడ్, శ్లాబులు వేసుకొని జీవిస్తున్నావారికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఈ పట్టాలు రిజిస్ట్రేషన్ చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరలేదు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయని ప్రజల్ని నమ్మించి మోసగించడంతో వైసిపిని ఓడిరచి నేడు టిడిపి కూటమికి పట్టంకట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరారు. పేదలు, బలహీనవర్గాల ప్రజలకు కూడా ఆటంకాలను తొలగించి ప్రతి ఇంటి యజమానికి శాశ్వత పట్టా మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో మండలంలో అన్ని కాలనీల నుండి ప్రజలను కదిలించి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, జోన్ కమిటీ సభ్యులు డి.అప్పలరాజు, వి.నరేంద్రకుమార్, బి.భారతి, డి.కొండమ్మ, డి.నాగరాజు, పి.శంకరరావు, పి.వెంకటరావు, కె.కుమారి, కాంత, సుజాత, మణి, పుష్ప, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు

# సామవేద షణ్ముఖ శర్మ ప్రవచనాలకు పోటెత్తిన ప్రజలు



కొత్తూరు ఏప్రిల్ 09(మేజర్ న్యూస్)మండల ప్రధాన కేంద్రం లో ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర దేవాలయం లో బుధవారం వసంత ఉత్సవాల్లో భాగంగా సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేద షణ్ముఖ శర్మ ప్రవచనాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, యల్ లక్ష్మీనారాయణ ఆహ్వానం మేరకు, కొత్తూరు వచ్చిన షణ్ముఖ శర్మకు కొత్తూరు మహిళలు కోలాట నృత్య ప్రదర్శన, స్థానిక వెంకటేశ్వర దేవాలయ పూజార్లు ఆలయ మర్యాద తో వేద మంత్రోత్సవాలతో స్వాగతం పలికారు. షణ్ముఖ శర్మ ప్రవచనాలు అహుతులను మంత్ర ముగ్దున్ని చేసాయి. భగవంతుడ్ని ఎన్ని రూపాల్లో పూజించిన, భగవంతుడు ఒక్కడే ముక్తిని ప్రసాధిస్తాడని ఆయన తన ప్రవచనాల్లో పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ సన్మార్గం లో నడచుకొని భగవంతుడ్ని నిత్యం ధ్యానం చేస్తే ముక్తి మార్గం కలుగుతుందని అన్నారు. కార్యక్రమం అనంతరం వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమం లో పలువుర్ని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్వామీజీలు, పండితులు,మరియు వివిధ గ్రామాలనుండి అశేష భక్తులు, మహిళలు హాజరయ్యారు.

# నివగాం సెక్టార్‌లో పౌష్టికాహార పక్షోత్సవాలు.



కొత్తూరు ఏప్రిల్ 09(మేజర్ న్యూస్ ) కొత్తూరు ఐసిడియస్ ప్రాజక్ట్ పరిది నివగాం సెక్టార్ లో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపర్ వైజర్ గౌసియా బేగం మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలు రక్త హీనత లేకుండా అన్ని పోషక విలువలు గల ఆహరం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల పరిది లో గల తల్లిదండ్రులు ఈ విషయం లో శ్రద్ద వహించాలని అన్నారు.పిల్లలు పౌష్టికాహార లోపం లేకుండా వారి తల్లిదండ్రులు శ్రద్ద వహించాలని కోరారు. ముఖ్యం ఈ నెల 8నుండి 22 వరకు నిర్వహిస్తున్న పక్షోత్సవాలలో పౌష్టికాహార లోపం గూర్చి పిల్లలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సెక్టార్ పరిధి లో గల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్.

– శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి.



పోలాకి ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు . బుధవారం కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలు మరియు మౌలిక సదుపాయాలు వంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా గత వైసిపి పాలనలో పరిష్కారం కానీ ఎన్నో సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ సమస్యలు అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం..




నరసన్నపేట ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ : నరసన్నపేట మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద ప్రజల దాహార్తిని తీర్చేందుకు మేజర్ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం సర్పంచ్ బూరల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, వార్డు సభ్యులు కోరాడ చంద్రభూషణ గుప్తా, రఘుపాత్రుని శ్రీధర్, ఈవో పల్లి ద్రాక్షాయిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు, బాటసారులకు చిక్కటి మజ్జిగ అందించారు వేసవి తీవ్రత కొనసాగే వరకు ఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తామని, ప్రజలు దాహార్తిని తీర్చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సర్పంచ్ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

# నర్సీపట్నంలో యువకుడి దారుణ హత్య



నర్సీపట్నం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ : నర్సీపట్నం మున్సిపాలిటీలో మద్యం మత్తులో యువకులు గొడవలు సృష్టించుకుని హత్యలు వరకు దారితీస్తుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు వెల్లడించారు. యువకులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి గొడవలకు దిగి హత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ఎస్పీ గారి ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోబోతున్నమని హెచ్చరించారు. నర్సీపట్నంలో ఇటీవల కాలంలో మద్యం మత్తులో 6 నెలల క్రితం నర్సీపట్నం కొత్త వీధిలో యువకుల మధ్య జరిగిన ఘర్షణ హత్యకు దారితీసింది అని. తాజాగా మున్సిపాలిటీ పరిధిలోని అయ్యన్న కాలనీలో తలుపులమ్మ తల్లి జాతర సందర్భంగా మద్యం సేవించిన ఇద్దరు యువకుల మధ్య మద్యం సేవించి ఘర్షణ దిగారు. అక్కడే బందోబస్తులో ఉన్న పోలీసులు వాళ్లకు సర్ది చెప్పి పంపించి వేసినప్పటికీ . జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు ముగిసిన తర్వాత రాత్రి 12 గంటల సమయంలో హతుడు రుత్తల ప్రసాద్ ఇంటికి వెళ్లి చిత్రాడ మహేష్ మరోసారి గొడవ పడ్డారు. ఈ ఘర్షణలో మహేష్ అనే యువకుడు ముందుగానే కత్తి సిద్ధం చేసుకుని వెళ్లి రుత్తల ప్రసాద్ అనే యువకుడిని కత్తితో పొడిచి హత్య చేశాడు అక్కడే ఉన్న మరో యువకుడు అడ్డుకోబోగా అతనిపై కూడా కత్తితో గాయాలు చేయడం జరిగిందని అని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. నర్సీపట్నం మున్సిపాలిటీ అయ్యన్న కాలనీలో మంగళవారం రాత్రి తలుపులమ్మ తల్లి పండగ జరిగింది. జాతర జరుగుతున్న సమయంలో చిత్రాడ మహేష్, రుత్తల ప్రసాద్ మద్యం సేవించి ఘర్షణ పడ్డారు. ప్రసాద్ ను కత్తితో పొడిచి హత్య చేశాడు. ఇదే సమయంలో అడ్డుగా వచ్చిన మరో యువకుడికి కూడా గాయాల య్యాయని సీఐ తెలిపారు. నిందితుడు మహేష్ పరార్ అయ్యాడని, గాలిస్తున్నామని తెలిపారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా మద్యం సేవించడమే కారణమని బహిరంగంగా మద్యం సేవించే వారిపై రోజుకు పది కేసులు వరకు నమోదు చేస్తున్నామని యువకుల్లో మార్పు కనపడలేదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాల ద్వారా డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెడుతున్నామని సీఐ తెలిపారు.ఖ

# ప్రభుత్వ పాఠశాలల పునర్ వైభవమే లక్ష్యం..

– నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు.



నరసన్నపేట ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని తమ్మయ్యపేట పాఠశాల స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో పాల్గొన్న నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు పేడాడ దాలినాయుడు విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి నాణ్యమైన విద్యను అందిస్తాం. విద్యార్థుల ప్రగతికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తాం. ప్రభుత్వం అందించే విద్యా సంక్షేమ పథకాలు అన్ని మీకు అందించేందుకు మా ఉపాధ్యాయ వర్గం సిద్ధంగా ఉంది. నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి అంటూ ఇంటింట ప్రచారం నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులతో ఆమోద పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రతిరోజు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, మండలంలో గల అన్ని పాఠశాలల్లోనూ విద్యార్థులను చేర్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలల్లో లభించే నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి అందించాలనే లక్ష్యంతో తల్లిదండ్రులతో మమేకమవుతూ పాఠశాలల పునర్ వైభవానికి కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల అవసరాన్ని ప్రతి తల్లిదండ్రులకు వివరిస్తూ, విద్యార్థుల మానసిక వికాసానికి ప్రభుత్వ పాఠశాలలో అనుసరిస్తున్న విద్యా విధానాన్ని వివరిస్తూ పాఠశాలల బలోపేతానికి తమ వంతు కృషి చేస్తున్నామని మండల విద్యాశాఖ అధికారులు శాంతారావు, దాలినాయుడు అన్నారు. ఈ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ లో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సి ఆర్ ఎం టి లు పాల్గొన్నారు.

# కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు నివేధించండి.

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐజి ఎఫ్.ఎస్.ఎల్. డైరెక్టర్ జి.పాలరాజు**




అనకాపల్లి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐజీ ఎఫ్.ఎస్.ఎల్. డైరెక్టర్ జి.పాలరాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐజీ కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐజీ పాలరాజు మాట్లాడుతూ పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న కేసుల దర్యాప్తు పురోగతిని సి.సి.టి.ఎన్.ఎస్ లో సమయానికి నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో అన్ని రివ్యూ మీటింగులు సి.సి.టి.ఎన్.ఎస్. ఆధారంగా నిర్వహించనున్నందున, ఎస్ఐలు, సిఐలు, డిఎస్పీలు దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని గ్రేవ్ కేసులు పరిశీలించడంతో పాటు, సి.సి.టి.ఎన్.ఎస్. వినియోగంలో ఉన్న అవరోధాలను తొలగించేందుకు ఐజీ పాలరాజు హామీ ఇచ్చారు. పోలీసు శాఖలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించాలనే దృష్ట్యా, సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తులో నిందితుల ఫోన్ నంబర్, ఇమెయిల్ ఐడి, ఐపీ అడ్రస్ ఆధారంగా త్వరితగతిన లోకేషన్ గుర్తించి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా లోని పోలీస్ స్టేషన్లో ఎక్కువగా ఏ రకమైన కేసులు నమోదు అవుతున్నాయో గుర్తించి, అటువంటి కేసులను సమీక్షించి తగ్గించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెట్టీ కేసుల నమోదు, కోర్టులలో జరిమానా విధింపు తదితర అంశాలపై కోర్టు కానిస్టేబుళ్లను అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ డ్రోన్‌ల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, పండుగలు, జాతర్ల వద్ద నిఘా పెంపు చేయాలని, అలాగే పేకాట, ఓపెన్ డ్రింకింగ్, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రముఖ ఆలయాలు, ప్రార్థన స్థలాలు, లేడీస్ హాస్టళ్ల భద్రత కోసం సీసీ కెమెరాలు, లేడీస్ హాస్టల్స్ భద్రతకు వాచ్‌మెన్ ఏర్పాటు చేయించాలన్నారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. మిస్సింగ్ కేసుల్లో ఆలస్యం లేకుండా తక్షణమే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలన్నారు. హిస్టరీ షీట్లు కలిగిన నేరస్తుల ప్రవర్తనపై నిఘా ఉంచి, కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. హత్య, రేప్, గంజాయి, రోబరీ, దొంగతనాలు, పోక్సో కేసుల్లో నిందితులపై ప్రత్యేక దృష్టి పెట్టి, అవసరమైతే రౌడీ/హిస్టరీ షీట్లు ప్రారంభించాలన్నారు.112 నంబరుకు వచ్చిన అర్జెంట్ కాల్స్‌కు వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి చెరుకుని సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి లభించే ప్రాంతాలు సేవించే వారి వివరాలను, సమాచారం ఏబీసీ కేటగిరి కింద సేకరించి జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలన్నారు. పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, గంజాయి, చోరీలు నియంత్రణ, లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం, సి.సి.టి.ఎన్.ఎస్. డేటా నమోదు వంటి అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, అనకాపల్లి డిఎస్పీ ఎం.శ్రావణి, నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు, పరవాడ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, ట్రైనీ డిఎస్పీ ఎం.వి.కృష్ణ చైతన్య, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, లక్ష్మి, రమేష్, గఫూర్, ఎస్సైలు ప్రసాద్, సురేష్, వెంకన్న, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళా వార్షిక క్యాలండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్‌బీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 2025-26 సంవత్సరంనకు సంబంధించిన ఉద్యోగ మేళా వార్షిక క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బుధవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెల 25 ,26 తేదీల్లో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ఆదేశాలు అనుకూలంగా 2025-26 సంవత్సరంనకు సంబంధించి వార్షిక క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా క్రమం తప్పకుండా జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గల లో నెలలో రెండు ఉద్యోగ మేళాలను, ప్రజాప్రతినిధులు మరియు అధికారులను సమన్వయం చేసుకొని విజయవంతంగా జరిపించవలసిందిగా జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి గోవిందరావు ను ఆదేశించారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు .

# అచ్యుతాపురం సెజ్లో బుచ్చియ్యపేట యువకుడు మృతి

బుచ్చయ్యపేట, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:-

అచ్యుతాపురం సెజ్ లో జరిగిన ప్రమాదంలో బుచ్చయ్యపేట మండలంలోని నీలకంఠాపురం గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందాడు. మంగళవారం ఉదయం ఆస్టర్ ఇండస్ట్రీస్లో లో స్క్రాప్ షాపు ఓనర్ సత్యనారాయణ కెమికల్ డ్రమ్ముస్ తీసుకువెళ్లారు. ఈ డ్రమ్స్ పరవాడ లో అన్లోడింగ్ చేస్తున్న సమయంలో ఆస్టర్ ఇండస్ట్రీస్లో కి చెందిన కెమికల్ పడాల హరినాథ్(23) పై ప్రమాదవశాత్తు రసాయన పదార్థాలు పడి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన హరినాధుని విశాఖలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సకి చేర్పించారు. పరిస్థితి విషమించి అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడి కుటుంబాన్ని కంపెనీ యాజమాన్యం మరియు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. కాగా పరవాడ ఏరియా సెజ్లలో వరుస ప్రమాదాలతో కార్మికులు భయాందోళన చెందుతున్నారు.

## ఫార్మా వ్యర్థాలు పీల్చి కార్మికుడు మృతి



ఫార్మా రసాయనలతో కూడిన కాలే డ్రమ్ములను శుభ్రపరు స్తుండగా మృతి చెందిన సం ఘటన బుధ వారం వెలు గు లోనికి స్థా నికులు ప్రజా సంఘాలు అందిం చిన వివరాల మేరకు ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్లో తుక్కు దుకాణంలో ఫార్మా పరిశ్రమలకు చెందిన వ్యర్థ రసాయనిక డ్రమ్ములను క్లీన్ చేస్తున్న సందర్భంలో తీవ్ర అస్వస్థతకు గురై బుచ్చయ్యపేట మం డలం నీలకంఠాపురం గ్రామానికి చెందిన పడాల అరున్నాద్ 24 బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. దీనిపై సమగ్ర వి చారణ చేసి ఫార్మా డ్రమ్ములను తుక్కు దుకాణానికి సరఫరా చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు .సంఘటనా స్థలాన్ని బుధవారం గని శెట్టి పరిశీలించారు. యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘించి సరఫరా చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటవాడుతున్న యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబానికి ఏ ఫార్మా యాజమాన్యం అయితే తుక్కు దుకాణానికి డ్రమ్ములు సరఫరా చేసిందో ఆ యాజమాన్యం చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఇలాంటి వ్యవహారాలపై కఠినంగా వ్యవహరించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## మండల విద్యుత్ శాఖ ఏఈగా శ్రీనివాస్



రావికమతం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్: మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గా శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ పనిచేస్తున్న ఏఈ నందన్ బదిలీ కాగా ఖాళీ అయిన స్థానంలో శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలో మూడు సబ్ స్టేషన్ లో నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ ఆదేశించిన విధంగా విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు.




## చింతపాక లో 50 ఎకరాల సరుగుడు తోట దగ్ధం

బుచ్చయ్యపేట, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:- మండలంలో చింతపాక గ్రామ సోమయాజులు చెరువు వద్ద చింతపాక, గున్నెంపూడి, గొంపా గ్రామాలకు చెందిన రైతుల సరుగుడు తోట ప్రమాదవ శాత్తు నిప్పు అంటుకొని 50 ఎకరాలు సరుగుడు తోట తో పాటు రెండు వ్యవసాయ బోర్ లు దగ్గధం కావడం జరిగింది. సర్వేనెంబర్ 2, 3, 41, 42, 43, 44, 45లలో సుమారు 25 మంది రైతులకు చెందిన సరగుడు తోటలు దగ్ధం చెందాయ్, రావికమతం అగ్నిమపాక దళం వచ్చి మంటలను అదుపు చేశారు. వారితో పాటు గ్రామంలో గల రైతులు యువకులు స్వచ్ఛందంగా మంటలను అదుపు చేయసారు. గ్రామ వీఆర్వో సోమిరెడ్డి రమణ, వీఆర్ఏ బొడ్డు శ్రీను నష్టాన్ని పరిశీలించి తాసిల్దార్ ఎం.లక్ష్మి కి రాత పూర్వకంగా తెలియచేశారు.

## అనకాపల్లి నూకాంబికను దర్శించుకున్న సీఎంఆర్ దంపతులు.



అనకాపల్లి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో బుధవారం సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేజేటి మారుతి ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామునికి పుష్పాంజలి



కశింకోట, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్‌బీ

మండల కేంద్రమైన కశింకోటలో ని జాతీయ రహదారి వద్ద వేంచేసియున్న శ్రీ కోదండ రాముని ఆలయంలో మంగళవారం రాత్రి పుష్పాంజలి కార్యక్రమం శ్రీమాన్ రేజేటి రామాచార్యులు తనయుడు రేజేటి మారుతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీరాముని కళ్యాణం నుండి మంగళవారం రాత్రి వరకు శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోలాటాలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రెడ్డి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు,బాలికలు భద్రతే మొదటి ప్రాధన్యత

**మహిళలు,బాలికలు పై జరుగుతున్న అఘాయిత్యాలు అరికట్టాలి**
**రేంజ్ పరిధిలో గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి.**
**రాష్ట్ర హోం శాఖామాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత.**



శ్రీకాకుళం, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్:
మహిళలు, బాలికలు భద్రతకు మొదట ప్రాధాన్యత ఇస్తూ,జరుగుతున్న అఘాయిత్యాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని విశాఖపట్నం రేంజ్ పరిధిలో గల పోలీస్ అధికారులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు.రాష్ట్ర హోం శాఖామాత్యుల శ్రీమతి వంగలపూడి అనిత శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి,ముందుగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం విశాఖపట్నం రేంజ్ డీఐజి గోపినాథ్ జట్టి,శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఏఎస్పీ అంకిత సురాన రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత వారికి పుష్ప గుచ్చాలను అందించి, ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జానపద కళాకారులు చేసిన తప్పెటగుళ్ల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం సమీక్ష సమావేశ మందిరంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శ్రీకాకుళం జిల్లాలో మహిళాలు, బాలికలు సంబంధించిన నేరాలు,ఫోక్సో, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు కేసులు, గ్రేవ్ ప్రాపర్టీ కేసులు నమోదు, నేర నియంత్రణ చర్యలు,కేసులు దర్యాప్తు లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,సీసీ కెమెరాలు ఏర్పాటు, డ్రోన్ కెమెరాల నిఘా,పర్యవేక్షణ,శక్తి పెట్రోలింగ్ బృందాలు పనితీరు, సిబ్బంది , వారి సంక్షేమ కార్యక్రమాలు తదితర ముఖ్యమైన అంశాలపై హోమ్ మినిస్టర్ కి జిల్లా ఎస్పీ శ్రీకాకుళం జిల్లా సంబంధించిన నేర గణంకాలు తెలియజేశారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలో నేర నియంత్రణ చర్యలులో భాగంగా గడిచిన 10 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలలో మహిళాలు, బాలికలు సంబంధించిన నేరాలు, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు నివారణ, సైబర్ కేసులు నమోదు,నేరగాళ్లు నేర ప్రవృత్తి గురించి క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తు, నేరాలు అరికట్టేందుకు జిల్లా ఎస్పీలతో పాటు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖామాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత మాట్లాడుతూ – పోలీసు ప్రతిష్ట పెంచేలా ప్రతి అధికారి సిబ్బంది సమన్వయం తో కలిసి విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు దశల వారీగా పోలీసు శాఖకు మౌలిక వసతులు కల్పిస్తామని,ఈ క్రమంలో పోలీసు వాహనాలు, ఫింగర్ ప్రింట్ పరికరాలు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలను అందిస్తామని పేర్కొన్నారు. శిక్షలు శాతం పెంచేందుకు మరింత కేసులు దర్యాప్తు చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు శక్తి బృందాలు ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహించాలని, ప్రత్యేక కార్యాచరణతో డ్రాప్ బాక్స్ లను ఏర్పాటు చేయించాలని ఆమె అన్నారు. పురుష విద్యార్థులుకు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక ఒక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పై నైపుణ్యం కలిగి ఉన్న సిబ్బంది నియమించి సైబర్ కేసులు త్వరితగతిన చేధించాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు వద్ద నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించి గంజాయి వంటి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాలయాలు, గృహ సముదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని త్వద్వర నేరాలు నియంత్రణ తోపాటు నేరాలు చేధించేందుకు అధికారుల అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ లకు వచ్చే మహిళలు ఫిర్యాదుదారులు పట్ల పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.నేర నియంత్రణలో సాంకేతికతను, సిసి కెమెరాలను, డ్రోన్స్ వినియోగించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాలు, డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, సిసి కెమెరాల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ముఖ్య కూడళ్ళు, ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. హోం శాఖామాత్యులు అనిత జిల్లాకు విచ్చేసిన సందర్భంగా అనిత కి శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ తరుపున దుసాలువతో సన్మాంచి జ్ఞాపికలను రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి,జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి,ఇతర పోలీసు అధికారులు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి,శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఏఎస్పీ అంకిత సురాన,అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు , డీఎస్పీలు సి. హెచ్. వివేకానంద,వివి అప్పారావు, అప్పారావు, శేషాద్రి, రాంబాబు, భవ్య రెడ్డి, రాఘవులు, శ్రీనివాసరావు, ఎస్బి సీఐ ఇమ్మన్యువల్ రాజు,పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

# రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్



నరసన్నపేట ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ : స్థానిక నరసన్నపేటరవీంద్ర భారతీ పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్ వేడుక నిర్వహించారు.ముఖ్య అతిథి గా విచ్చేసిన డాక్టర్ చల్లా కృషి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని,వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దే దిశగా కృషి చేయాలని,ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం ద్వారా వారిలోని ఆత్మవిశ్వాసం పెరిగి వారికి మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవరావు మాట్లాడుతూ చిన్నారులలో నిసృజనాత్మక శక్తి సామర్థ్యాలు వెలికి తీయడానికి తోడ్పడే విధంగా ఈ విద్యా విధానం అమలు చేయడం ద్వారా వారి భావి జీవితానికి మెరుగులు దిద్దడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమములో నార్త్ ఆంధ్రా జోనల్ ఇంచార్జ్ వెంకటేష్,సీ జీ యం.వసంత,జీ యం.కె.రమ్య,చిన్నారులు,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.చిన్నారులు చేసిన పలు నృత్యాలు అందరినీ అలరించాయి.



## బీసీ భవన్ త్వరలో ప్రారంభం

శ్రీకాకుళంటౌన్, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్ : పట్టణంలో నిర్మించిన బీసీ భవన్ త్వరలో ప్రారంభిస్తామని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. బుధవారం బీసీ భవన్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, బీసీ భవన్ అత్యాధునిక పద్ధతిలో నిర్మాణాలు జరిగాయని, తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మదారపు వెంకటేష్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### రైలు ప్రమాధంలో గుర్తు తెలియని యువకుడు మృతి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్: మండలం హరిశ్చంద్రపురం,తిలారు రైల్వే స్టేషన్ మధ్యలో బుధవారం జరి గిన రైలు ప్రమాధంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు 30 సంవత్సరాలు వయస్సుకలిగి, తెల్లని గల్లు షర్టు, నలుపు రంగు ఫ్యాట్ ధరించి చామనిచాయ రంగు కలిగి ఉన్నా డు. ఈ మేరకు పలాస జీఆర్పీ హెచ్సీ డి. హరినాద్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నాడు. మృతుని వివరాలు తెలిసిన యడల 8985021143 నెంబర్‌కు సంప్రదించాలని హరినాద్ కోరారు.

## రవికి రూ.32వేలు ఆర్థిక సహాయం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్: సంతబొమ్మాళి మండలం కాపు గోదాయవలస గ్రామానికి చెందిన చెల్లూరి రవి అనారోగ్యంతో శ్రీకాకుళం కిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో వైద్య ఖర్చులు నిమిత్తం కోటబొమ్మాళి మండలం చలమయ్యపేట గ్రామ సంఘం సభ్యులు బుధవారం రూ.32.100లు నగదును అసుపత్రికి వెళ్ళి రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సంఘ సభ్యులు అంగ గున్నయ్య, గేదేల వీరన్నస్వామి, చెల్లూరి బాలరాజు, జి. విజయకుమార్‌లు రవి కుటుంబసభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అర్థిక సహాయం అందించిన చలమయ్యలపేట గ్రామ సంఘానికి కాపు గోదాయవలస గ్రామానికి చెందిన యువత అభినందనలు తెలిపారు.



## పర్యాటక రంగాన్ని అభివృద్ధికి చర్యలు చేపట్టండి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్: పర్యాటక రంగానికి పరిశ్రమ హోదాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత రంగాన్ని జిల్లాలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. టెక్కలిలో పట్టు మహాదేవ్ కోనేరు, భావనపాడు బీచ్, కొత్తపేట కొండ, వీటితోపాటే టెక్కలిలో దివంగత నేత మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు పేరిట నెలకొల్పిన పార్కు అభివృద్ధికి చర్యలు చేపడుతూ సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నక్షత్ హోటల్స్ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఆయా ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఒక మంచి వాతావరణం ఉండే విధంగా గ్రీనరీ, చిన్నారులు ఆడుకునేందుకు పార్కు, వంటివి సదుపాయాలు ఏర్పాటుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పర్యటనకు వచ్చేవారంతా ఆనందాలను పంచుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ రమణ, జెఈ మన్మధరావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు ఐ డి కార్డులు,
# పింఛన్లు మంజూరు చేయాలి




పలాస,ఏప్రిల్ 09,మేజర్ న్యూస్.
అర్హత కలిగిన డప్పు కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులు,పింఛన్లు మంజూరు చేయాలని డప్పు కళాకారుల సంఘం(కెవిపిఎస్)నాయకులు తోట సిమ్మయ్య,రుంకు రామారావు,రోకళ్ల తిరుపతి డిమాండ్ చేశారు.కాశీబుగ్గ పాత బస్టాండ్ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహం నుంచి శ్రీనివాస లాడ్జ జంక్షన్ వరకు బుధవారం డప్పులుతో ర్యాలీ చేపట్టారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మంకినమ్మ గుడి ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాలు ఫలితంగా ప్రభుత్వాలు పింఛన్లు,కార్డులు మంజూరు చేశాయని కానీ ఇంకా అనేకమంది అర్హులు ఉన్నారని తెలిపారు. సాంప్రదాయ కళలకు ప్రోత్సాహం కల్పించాలంటే డప్పు కళాకారులను ఆదుకొని ముందుకు తీసుకు రావాలని కోరారు.కళాకారులందరికి గజ్జెలు,డప్పులు,డ్రమ్ములు, సన్నాయి వంటి వాయిద్యాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సమస్యలు పరిష్కారం కోసం కళాకారులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.సమస్యలపై ఈ నెల 21 న ఆర్ డి ఓ కు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించారు.రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె మోహనరావు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో జోగి జనార్ధన,ఎ నాగేశ్వరావు,సి హెచ్ చరణ్,టి భగీరది,జి హరికృష్ణ, పి శివరాం,జి దాసు,ఆర్ హరికృష్ణ, కె పాపారావు,టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారానికి పి. వీరలత( శ్రీలత )ఎంపిక



విశాఖపట్నం ,మేజర్ న్యూస్:జర్నలిజం కి గౌరవంతెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో 2024%-%25 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం ఏప్రిల్ 12న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వైభవంగా జరగనుంది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఈ మేరకు అవార్డు గ్రహీతల జాబితాను ప్రకటించారుఈ సందర్భంగా విశాఖపట్నం నగరానికి చెందిన ఆంధ్ర వాయిస్ రిపోర్టర్ పి. వీరలత మహిళా జర్నలిస్టుల విభాగంలో ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక కావడం విశేషం. వృత్తిపట్ల ఉన్న నిబద్ధత, సమాజం పట్ల ఆమె చూపిన బాధ్యతాయుతమైన దృక్పథం ఆమెకు ఈ పురస్కారాన్ని అందించాయి. ఇప్పటికీ అనేక పర్యాయాలు ఎన్నో అవార్డులు పొందిన శ్రీ లత, ఈసారి ఉగాది పురస్కారానికి ఎంపిక కావడం పట్ల విశాఖపట్నం జర్నలిస్టు వర్గం ఆనందం వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే పత్రికా రంగంలో పలు కీలక కథనాలతో ప్రాచుర్యం పొందిన ఆమె, అవసర సమయంలో తోటి జర్నలిస్టులకు అండగా నిలిచిన సందర్భాలు అనేకం"శ్రీలత వంటి జర్నలిస్టులు వృత్తికి గౌరవాన్ని తీసుకొస్తున్నారు. ఆమె మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తున్నాం," అని పలువురు సహచర జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.ఈ అవార్డు ఆమె జర్నలిస్టిక్ ప్రయాణంలో మరో మైలురాయిగా నిలివనుంది

## కలుషిత నీరు తాగలేక ఇబ్బంది పడుతున్న ప్రజలు



పద్మనాభం,ఏప్రిల్ 9,మేజర్ న్యూస్:

పద్మనాభం మండలం రేవిడి పంచాయతీ పరిధిలో రౌతులపాలెం కాలనీలో నిత్యం కొళాయిల ద్వారా కలుషిత నీరు రావడం వల్ల స్థానిక సచివా లయానికి వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవట్లేదని గత మూడు నెలల నుంచి కలుషిత నీరు వల్ల చాలా ఇబ్బంది పడుతు న్నామని,మేము త్రాగునీటికి ఎటు పోలేని పరిస్థితిని స్థానికులు తమ గోడును విన్నవించుకున్నారు. కొళాయి పైపులను మురుకు కాలువల గుండా వేయ డం వల్ల పైపులు పడే మూరు?నీరు కూడా కొళాయి నీరుతో పాటు వస్తుందని, మంచినీళ్ల ట్యాంకు అపరిశుభ్రంగా ఉందని అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన చూచాయిగా వస్తున్నారు వెళ్తున్నారు తప్ప, పూర్తిగా పట్టించుకునే నాధుడే లేరని స్థానికులు తమ గోడును వెలబుచ్చుకున్నారు. తాము చేసేది ఏమీ లేక ఆ కుళాయిల నుంచి వస్తున్న మురికి నీరు వాడుకోలేక నరకయాతన అనుభవిస్తున్నామని తెలియజేశారు. మేము కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఆయనే మా సమస్యకు పరిష్కారం చేస్తారని అన్నారు.

## వృత్తినిష్ఠకు గౌరవం ఉగాది పురస్కారానికి ఎమ్మెస్సార్ ప్రసాద్ ఎంపిక.



విశాఖపట్నం ,మేజర్ న్యూస్: తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్) ప్రతి సంవత్సరం ప్రఖ్యాతి గాంచిన "ఉగాది పురస్కారాలను" విభిన్న విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులకు ప్రదానం చేస్తోంది. 2024%-%25 సంవత్సరానికి గాను ఈ అవార్డుల జాబితాను సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తాజాగా ప్రకటించారు. ఈ ఏడాది ఈ గౌరవానికి అర్హులైన పలువురు జర్నలిస్టుల పేర్లు ప్రకటించగా, వారిలో విశేషంగా నిలిచినవారు వి డిజిటల్ న్యూస్ బ్యూరో ఇన్‌చార్జ్, సీనియర్ జర్నలిస్టు ఎమ్మెస్సార్ ప్రసాద్.ఈనెల 12వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో .... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన న్యాయ నిపుణులు,భారత సుప్రీంకోర్టు గౌరవ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ గారు చేతుల మీదుగా అవార్డును స్వీకరించనున్నారు. బఎమ్మెస్సార్ ప్రసాద్ఏవిధంగా ప్రశంసలు అందుకుంటున్నారంటే ఎమ్మెస్సార్ ప్రసాద్ జర్నలిజం పట్ల చూపిన అసాధారణ నిబద్ధత, ఎల్ల తరబడి విలేకరిగా చేసిన సమర్పణతో కూడిన సేవలు, సహచరుల పట్ల ఉన్న మానవీయ దృక్పథం ఇవన్నీ కలిసి ఆయనను ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు అర్హుడిగా

## 296, 388 జిఓ పట్టాలు రిజిస్ట్రేషన్స్ చేయాలి

మధురవాడ, ,మేజర్ న్యూస్:ఆరిలోవ ప్రాంతాల్లో లక్షలాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకు 2015, 2017 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 296, 388 జిఓల ప్రకారం ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని, జిఓ 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు విశాఖ రూరల్ తహశీల్దార్ కార్యాల యం వద్ద కొత్త పట్టాలు, గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్‌కోసం వేలాదిమందితో ఆందోళన చేపట్టింది. ఈ ధర్నాకు ముందు డ్వెరీఫాం జంక్షన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన చేపట్టింది. ఈ ధర్నాలో జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వభూముల్లోనూ, పోరంబోకు స్థలాల్లోనూ, కొండవాలు, మురికివాడల ప్రాంతాల్లోనూ రేకులు షెడ్, శ్లాబులు వేసుకొని జీవిస్తున్నావారికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. వివాదస్పద స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వమే పరిష్కారం చూపి వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబా తలదాచుకోవడానికి ప్రభుత్వ సొంతంటి కళ ఎలాగూ నెరవేర్చలేకపోతున్నదని, కనీసం పేదలు వేసుకున్న ఇళ్ళకు పట్టా కాగితం ఎందుకు ఇవ్వడం లేదన్నారు. నేడు ప్రభుత్వం ఇళ్ళు, ఇళ్ళపట్టాలు ఇస్తున్నామని ఆర్భాటం, జివోలు తప్ప వాటిని పేదవాడికి అమలు చేయడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 2015 ఆగష్టులో జిఓ నెం 296 ప్రకారం కొంతమందికి పట్టాలు జారీచేయగా మరికొంతమందికి 2017 సెప్టెంబరులో 100 చ.గ.లు లోపు ఉన్నవారికి ఉచిత పట్టా, 100 చ.గ.దాటేవారికి మార్కెట్ వాల్యూ పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి కొద్దిమందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈ పట్టాలు రిజిస్ట్రేషన్ చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరలేదు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయని ప్రజల్ని నమ్మించి




మోసగించడంతో వైసిపిని ఓడిరచి నేడు టిడిపి కూటమికి పట్టంకట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరారు. పట్టా రిజిస్ట్రేషన్ అయితే పట్టాదారుని తదనంతరం పిల్లల పేరుకు మారడంతో పాటు వారి కుటుంబ అవసరాలకోసం బ్యాంకులో తనఖాపట్టి లోన్లు తీసుకోవడానికి, ఆడపిల్లలు పసుపుకుంకుమల క్రింద ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు. కనుక తక్షణమే పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని, పట్టాలు లేనివారికి పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారుసిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ గెడ్డలు, కాలువలు, వివాదపు స్థలాల్లో ఉన్న వారికి సైతం ప్రభుత్వం పట్టాలు ఇవ్వనిరాకరిస్తోందన్నారు. కానీ విశాఖలో భూ కబ్జాదారులకు, రాజకీయ అండదండలున్నవారికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పట్టాలు ఇవ్వడమే కాకుండా వాటిని రిజిస్ట్రేషన్ కూడా చేయడానికి సహకరించడం దురదృష్టకరమన్నారు. పేదలు, బలహీనవర్గాల ప్రజలకు కూడా ఆటంకాలను తొలగించి ప్రతి ఇంటి యజమానికి శాశ్వత పట్టా మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో మండలంలో అన్ని కాలనీల నుండి ప్రజలను కదిలించి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, జోన్ కమిటీ సభ్యులు డి.అప్పలరాజు, వి.నరేంద్రకుమార్, బి.భారతి, డి.కొండమ్మ, డి.నాగరాజు, పి.శంకరరావు, పి.వెంకటరావు, కె.కుమారి, కాంత, సుజాత, మణి, పుష్ప, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.

సీతానగరం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్....

మండలంలో మరిపి వలస గ్రామంలో ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతిచెందిన సంఘటన చోటు చేసుకోండి స్థానికులు అందించిన వివరాలు ప్రకారం.మరిపివలస గ్రామానికి చెందిన కే పండుయ్య (60)అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా సీతానగరం నుండి పార్వతిపురం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో సంఘటన స్థలంలో మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన వ్యక్తుల్లో ఒకరికి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియవలసింది.

## గొంప లో గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభం



రావికమతం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్: గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ బుధవారం భూమి పూజ చేశారు. చేపూరి సత్య రావు ఇంటి నుంచి భీము నాయుడు ఇంటి వరకు ఉన్న రహదారి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వర్షాకాలంలో మరి అధ్వానంగా తయారైందని ఈ వీధిలోని ప్రజలు ఎంపీటీసీ సూర్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన ఎంపీటీసీ నిధుల నుంచి 2 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో చేపట్టనున్న పనులను సూర్యనారాయణ ప్రారంభించారు దుస్తులవారిగా ఈ రహదారిని మరింత అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు.

# వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ఇచ్చిన షాక్

### ట్రీట్మెంట్ నుంచి ఇంకా కనువిప్పు కలిగించుకోలేదు....

### రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా.

విశాఖపట్నం తన భాషను మార్చుకోకపోతే వైకాపాను రాజకీయ సమాధి చేస్తారు.... పల్లా హెచ్చరిక.అధికారంలో ఉన్నన్నాళ్ళు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు కుతంత్రాలు అరాచకాలు. అవినీతి . మరియు కక్ష సాదింపు చర్యలకు పాల్పడి ఇప్పుడు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు పోలీసులకి నీతులు చెబుతున్నాడని జగన్ పరిస్థితిని చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. 72వ వార్డు శ్రీనగర్ అఫీషియల్ కాలనీ వద్ద కేడర్ విత్ లీడర్./ కార్యకర్తలతో నాయకుడు/ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వార్డ్ కార్యకర్తలతో అల్పాహారం సేకరించి వారితో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారికి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా చంద్రబాబు గారి నాయకత్వంలో మోడీ గారి సహకారంతో పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో రెండు దశాబ్దాలుగా కోటమీ ప్రభుత్వం రాష్ట్రాన్ని




పాలిస్తుంది అని అన్నారు రాష్ట్ర ప్రజలు. రాష్ట్ర ప్రజలు ప్రశాంతమైన వాతావరణం ని కోరుకుంటారు అభివృద్ధికి మరియు సంక్షేమ ఆశిస్తారని అన్నారు ప్రజల ఆశలు వమ్ము చేయకుండా కుటమి ప్రభుత్వం పాలన చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్. 67వ డించార్జ్ అక్కిన లక్ష్మణరావు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిని విజయకుమార్. 72వ టిడిపి నాయకులు సాలాపు రామారావు. బీసీ నాయకులు దొడ్డి సత్య రావు ఐటీడీపీ నాయకురాలు ఉషారాణి మాధవ్ .మురళి తదితరులు పాల్గొన్నారూ..

## జి భీమవరంలో నేచురల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్

కశింకోట, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్: కశింకోట మండలంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ విభాగంలో నేచురల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా జి భీమవరం గ్రామంలో అనకాపల్లి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ సి. హెచ్ లచ్చన్న ఆధ్వర్యంలో ఫార్మర్ ద్వారపు రెడ్డి రవ ంణ, ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి ఏటీఎం, ఏ గ్రేడ్ మోడల్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శిక్షణకు హాజరైన శిక్షకులు ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్ మరియు నోడల్ ఆఫీసర్స్ లకు క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. మోడల్ మేకర్ కాయల దేవి ఫీల్డ్ లో ఎటిఎం మోడల్ విధానమును డెమో ప్లాట్ గా వేసి చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో భాగముగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రీజనల్ టెక్నికల్ లీడ్ ప్రకాష్, ఆర్.టి.ఒ. హేమసుందర్ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్ ప్రకృతి వ్యవసాయ మోడల్ ఆఫీసర్స్ కు, రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అందరు కూడా నవదాన్య 30 రకాల విత్తనాలు ఒక ఎకరాకు 12 కిలోలు వేసుకోవాలని తద్వారా భూమిసారవంతంగా మారి రైతుకు అదనపు ఆదాయం కూడా పొంద వచ్చు నని తెలియజేశారు. సుందరయ్య పేట గ్రామంలో మెగా ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ను పరిశీలించి షాపులో ఉన్న కషాయాలు, ద్రావణాలను కె. అరుణ ను అడిగి తెలుసు కషాయాల తయారీ విధానమును శిక్షకులకు ప్రాక్టికల్ గా సీనియర్ అసోషియేట్ కుంజా అనంతరామ్, సీనియర్ అసోషియేట్ నీలిమ సమక్షంలో తయారు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో రైతులు, డ్వాక్రా మహిళలు ప్రకృతి వ్యవసాయ జిల్లా, డివిజన్ కేడర్, మండల కేడర్స్ ఎ.పి.సి.ఎన్.ఎఫ్ సిబ్బందిపాల్గొన్నారు .

## ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి మేలు



రావికమతం ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయంలో పండిన పంటలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిస్తాయని ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ జీ.గుణవతి తెలిపారు. మండల కేంద్రం గంజి వారి రామాలయంలో బుధవారం నిర్వహించిన డ్వాక్రా మహిళల సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సాంప్రదాయ సాగులో ఉపయోగించే రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు అవశేషాలు తిండి గింజల్లో మిగిలిపోతయన్నారు. వీటితో తయారుచేసిన ఆహారం తినడం వలన వివిధ రకాల రోగాలకు ప్రజల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని నివారణకు ప్రకృతి వ్యవసాయం ఒకటే మార్గం అన్నారు. ప్రకృతి నుంచి లభించే వనరులు ఉపయోగించి తయారుచేసిన సేంద్రియ ఎరువులు, క్రిమి సంహారక మందులు ఉపయోగించి పండించిన తృణ ధాన్యాలు ఆహార ధాన్యాలు ప్రజల ఆరోగ్యాన్ని హాని కలిగించవని తెలిపారు. ప్రతి ఒక మహిళ ఇంటి ఆవరణలో పెరటి తోటలు పెంపకం వాటిలో కూరగాయలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎస్ఐగా ప్రసాద్ రావుకు అవార్డు- జిల్లా ఎస్పీ తుహాన్ సినహ

మునగపాక ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పి ప్రసాద్ రావు ను ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్పీ తుహాన్ సినః చేతుల మీదగా అవార్డుఅందుకున్నారు, బుధవారం జిల్లా క్రైమ్ మీటింగ్లో మునగపాక మండలంలో క్రైమ్ రేటు తగ్గినందుకు, పెండింగ్ కేసులు పరిష్కరించడంలోనూ, పలుచోరీలలో నిందితులను వెంటనే పట్టుకోవడంలోనూ, భారీ వాహనాలు నిరోధించడంలో రాజకీయ నాయకులు ఒత్తిళ్లకు తగ్గకుండా, మండల ప్రజలతో ఎక్కడికక్కడ క్రైమ్ రేట్ తగ్గించడంలోనూ, తన దిగువ స్థాయి సిబ్బందితో పలు కేసులు చేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్పీ తుహాన్ సినహ చేతుల



మీదగా బెస్ట్ అవార్డు సర్టిఫికెట్ అందజేశారు, ఈ కార్యక్రమంలో పరవాడ డిఎస్పి విష్ణు స్వరూప్, నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## నవోదయలో సీటు సాధించిన పుణ్యకీర్తనకు అభినందనలు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:- మండలంలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన వడ్డాదికి చెందిన విద్యార్థిని పులిగా పుణ్యకీర్తనను బుధవారం టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండా నరేష్ సాలువతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని చిన్నారిని ఆశీర్వదించారు. పులిగా శ్రీనివాసరావు, పద్మజ దంపతుల కుమార్తె పుణ్య కీర్తన ఈఏడాది జనవరిలో జరిగిన ఆరో తరగతి ప్రవేశ పరీక్షల్లో 90% శాతంపైగా మార్కులతో విశాఖపట్నం కొమ్మాదిలో ఉన్న నవోదయ స్కూల్లో అడ్మిషన్ సాధించింది. 2019లో శ్రీనివాసరావు పెద్ద కుమార్తె భాగ్య దేవిశ్రీ కూడా నవోదయ స్కూల్లో అడ్మిషన్ సాధించింది. చిన్నారి పుణ్య కీర్తన స్థానిక పిఎంఎస్ మోడల్ స్కూల్లో నవోదయ కోచింగ్ తీసుకుంది. ఈ కార్యక్రమంలో సాయం శేషు,తలారి శంకర్,వడ్డాది హైస్కూల్ చైర్మన్ కోవెల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ నెల పండుగలో భాగంగా
# ఆహుతులను ఆనందపచేస్తున్న సాంస్కృతిక

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్,:

నూకాలమ్మ వారి నెల పండుగలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేస్తున్నాయి ఎంత చక్కని కార్యక్రమాలు నిర్వహణకు సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ ని పలువురు అభినందిస్తున్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ పర్యవేక్షణలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న నూకంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలలో భాగంగా 13 వ రోజు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివ కేశవులు అన్నమయ్య కోలాట సంస్థ ఏం సుజాత, పి గౌరీ, మల్కాపురం, వారి కీర్తనలు కోలాటాలు, చప్ప శివకుమార్ శిష్య బృందం విజయవాడ చిన్నారుల నృత్య గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మా ఊరి వెంకటరమణ పద్మావతి దంపతులు, కటకం లక్ష్మణరావు ( శ్రీ కన్యాకా పరమేశ్వరి అయ్యప్ప దేవాలయం), బిళ్లపాటి కృష్ణ కుమార్ ( శ్రీ కన్యాకాపరమేశ్వరి దేవాలయం ),దాడి



రాజేశ్వరి ( శ్రీవారి సేవ సంఘం ), బోలిశెట్టి శ్రీనివాస్ ( వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ), అప్పికొండ గణేష్ ( సత్యన్నారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ ), పాల్గొన్నారు. మా ఊరి వెంకటరమణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు . సీఎంఆర్ అధినేత మా ఊరి వెంకటరమణ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యం చేసిన శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కళాకారులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మ పాత్రను చక్రవర్తి, సకల గోవింద్, గండేపల్లి మురళి పాల్గొన్నారు.

## అర్హులందరికీ రుణాలు మంజూరు చేస్తాం : ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్

రాష్ట్ర నారా చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాలకు చేయూతనివ్వాలని బీసీ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాల మంజూరు చచేయాలని ఆలోచనతో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు వార్డ్ లు 9, 10, 11, 12, 13 లకు ఈరోజు 13వ వార్డులో బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ బ్యాంకు అధికారులతో ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు రామకృష్ణబాబు, జీవీఎంసీ జోనల్ కమిషనర్, కనక మహాలక్ష్మి, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు , వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత, 13వ అధ్యక్షులు



ధర్మారావు, ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ , మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి , క్లస్టర్ తురకపూడి బాలస్వామి , తొమ్మిదవ వార్డు ఇంచార్జ్ బుదుమూరి గోవింద్, పదో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, 11వ వార్డు అధ్యక్ష ఇంచార్జీలు ముగడ రాజారావు, రాగతి అచ్చుతరావు, 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, పార్లమెంటరీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 'కొణిదల మార్క్ శంకర్ పవనోవిచ్ కొలుకోవాలని ప్రత్యేక పూజలు



విశాఖ:-డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు చిన్న కుమారుడు 'కొణిదల మార్క్ శంకర్ పవనోవిచ్'త్వరగా కొలుకోవాలని కోరుకుంటూ,సకల దేవతా ఆశీస్సులు అన్నా లేజినోవా,పవన్ కళ్యాణ్ దంపతులకు ఉండాలని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పూజలు చేశారు...విశాఖ వెంకోజిపాలెం హనుమాన్ దేవాలయంలో ఈ ప్రత్యేక పూజలు చేసి500 కొబ్బరికాయలు కొట్టారు...మా ఆరాధ్యులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి చిన్న కుమారుడు...కొణిదల వంశ వారసుడు...సింగపూర్ లో వేసవి శిబిరం లో గాయపడిన పవనోవిచ్ గాయాలు నుంచి కోలుకోవాలని జనసేన పర్యావరణ రాష్ట్ర విభాగ ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్యపంచకర్ల సందీప్,సంకు వెంకటేశ్వరరావు, నాగలక్ష్మి,కార్పొరేటర్లు ఉషశ్రీ,కందుల నాగరాజు, జనసేన నాయకులు పోతు వెంకట ప్రసాద్,కళ,శ్రీనివాస్ పట్నాయక్,శేఖరి శ్రీనివాస్,శేఖర్ లు ప్రార్థించారు...

## రెండు ఆటోలతో 8లక్షల 60వేల రూ గంజాయి స్వాధీనం.....

సి ఐ పి వి రమణ.........

కొయ్యూరు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :కొయ్యూరు సి ఐ పి వి రమణ కు వచ్చిన ముందస్తు సమాచారం తో వాహన తనిఖీ లు చేయగా రెండు ఆటోలతో తరలిస్తున్న 172.310కేజిల గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. అలాగే వై రామవరం మండలం మర్రి గూడెం గ్రామానికి చెందిన శెట్టి సంధ్యారావును అదుపులోకి తీసుకున్నామని ఆయన తెలిపారు.

